నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
సోమవారం 03 జూలై 2023



## జాతీయ సదస్సులో పాల్గొన్న భీంపల్లి శ్రీకాంత్

మహబూబ్ నగర్ : శ్రీశైలం దేవస్థానం ఆధ్వర్యంలో తెలుగు విశ్వవిద్యాలయం శ్రీశైలం శాఖ, సాహితీలహరి- విజయవాడ సంయుక్త నిర్వహణలో జరిగిన జాతీయ సదస్సులో పాలమూరు జిల్లాకు చెందిన కవి, పరిశోధకులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఆదివారం "శ్రీశైలక్షేత్ర వైభవం" అంశంపై శ్రీశైలం క్షేత్రంలో నిర్వహించిన జాతీయ సదస్సులో భీంపల్లి శ్రీకాంత్ "ప్రాచీన సాహిత్యంలో శ్రీశైలక్షేత్ర ప్రస్తావన" అనే అంశంపై పత్రసమర్పణ చేశారు.ఇందులో శ్రీశైలం పుట్టుపూర్వోత్తరాలను, వేదాలలో, పురాణాలలో, శాసనాలలో, కావ్యాలలో ఉన్న శ్రీశైలక్షేత్ర ప్రస్తావనను తెలియజేశారు. అనంతరం భీంపల్లి శ్రీకాంత్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ అర్చక పరిషత్ సంచాలకులు డాక్టర్ వేదాంతం రాజగోపాల చక్రవర్తి, దేవస్థానం సహాయ కార్యనిర్వాహణాధికారి ఎం.హరిదాసు, మెమెంటో, ప్రశంసాపత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ కడప అనిల్ కుమార్, సభాధ్యక్షులు, ప్రముఖ పరిశోధకులు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్, తెలుగు అకాడమీ పూర్వ డైరెక్టర్ ఆచార్య కె.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# గుడిసెపోరు..ఆగని హోరు

- ఇంటి జాగాలేక ప్రజల ఇక్కట్లు
- గుండెలు ఆగినా గుడిసెలను వదలం
- 20 ఏండ్లుగా ఇంటి జాగాలు లేక విలవిల
- ప్రభుత్వ భూమి అడుగుతున్నాం ఎవరి జాగీరు కావాలని అనడం లేదు
- గుడిసె వాసుల పోరాటానికి సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు



నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల పరిధిలో మహంకాళి అమమిట్ట దగ్గర 20 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం పేదల ఇళ్ల స్థలాల కోసం 14 ఎకరాల భూమిని కేటాయించింది. అప్పటినుంచి నేటిదాకా పేదలకు పట్టాలివ్వకుండా పాలకులు కాలం గడుపుతూ వచ్చారు. ఇంటి స్థలాల కోసం పట్టాలు ఇవ్వాలని కోరుతూ అనేకసార్లు అధికారులను కలిశారు. కలెక్టర్ ను ఎమ్మెల్యే ను మంత్రులను కలిసి తమ గోడును వెళ్ళబోసుకున్నారు. అయినా ఫలితం లేదు. ఈదలు ఇల్లు లేక ఒకే గదిలో రెండు మూడు కుటుంబాలు నివసిస్తూ జీవిస్తున్నారు. తూడుకుర్తి తిరుపతమ్మ కు గ్రామంలో సెంటు భూమి లేదు. పోద్దస్థానం కూలి చేసి తలదాచుకుందామంటే ఇల్లు లేక ఇబ్బందులు పడుతుంది. కూడుకుర్తి సుజాత ,జయమ్మ ,పార్వతమ్మ ,రజిత, లక్ష్మమ్మ ,సోమేశ్వరి ,రాములమ్మ అలివేల, పెద్ద బాలమ్మ ,శంకరమ్మ, నాగలక్ష్మి ,రమణమ్మ ,బుచ్చన్న ,అనసూయమ్మ ,అరుణ, ఇలా 250 మందికి పెంట్లవెల్లి లో ఇల్లు లేదు. ఇంటి జాగాలు లేవు. వీరంతా వారం రోజుల క్రితం ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్నారు. పోలీసులు సివిల్ డ్రస్సులో వచ్చి గుడిసెలు తీయకపోతే డోజర్లు పెట్టి తొలగిస్తామని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే ఎమ్మార్వో స్థాయి అధికారులు వచ్చి స్థలాన్ని పరిశీలిస్తున్నారు. గతంలో ఇక్కడ రైతు వేదికలు నిర్మించాలని ప్రయత్నం చేశారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం పట్టాలిచ్చి రెండు పడకల గది నిర్మించి ఇవ్వాలని కోరుతున్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అనేకచోట్ల గుడిసె స్థలాల కోసం పోరాటాలు చేస్తున్నారు. సమగ్ర సర్వే నివేదిక ప్రకారం ఐదు లక్షల మందికి పైగా ఇల్లు లేవని తెలుస్తోంది. ఇందులో మూడు లక్షల పేదలకు పైగా జాగాలు లేవు. ఈనెల 26 ,27 తేదీలలో మండలాల పరిధిలో ఇంటి జాగాల కోసం ధర్నాలు నిర్వహించారు. నాగర్ కర్నూలు జిల్లాలో కోడేరు మండలం ఎతమ్ లో వంగూరు మండలం దిండి చింతపల్లి బల్మూరు మండల కేంద్రంలో నాగర్ కర్నూల్ మండలం చందాయిపల్లిలో గుడిసె పోరాటాలు జరుగుతున్నాయి. వనపర్తి జిల్లా అమరచింత లోను గుడిసె స్థలాల కోసం ఆందోళనలు జరుగుతున్నాయి. మొత్తం పదివేల మందికి పైగా కోసం గుడిసెలు వేసుకొని ఆందోళన నిర్వహిస్తున్నారు.

**పోలీసుల దాష్టీకం**

పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించడానికి పాలకులు పోలీసులను పావుగా వాడుకుంటున్నారు. వీరు కంపెనీల కోసం ఫామ్ హౌసుల కోసమో జాగాలను అడగడం లేదు. కాసింత జాగా ఇస్తే ఇంటి నిర్మాణం చేసుకుందామని ఆశపడుతున్నారు. ప్రభుత్వంలో ఉన్న అధికార పార్టీ నాయకులు కొందరు ప్రభుత్వ భూమిపై కన్నేసి కబ్జా చేసుకుని ప్రయత్నం చేస్తున్నాను. రైతు వేదికలు శ్మశానవాటికలు డంపింగ్ యార్డుల పేరుతో ప్రభుత్వ స్థలాలను వాడుకోవాలని సూచిస్తున్నారు. తర్వాత ఇట్టి భూములను కబ్జా చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. అమరచింత దిండు చింతపల్లిలో వేస్తున్న గుడిసెలను పోలీసుల చేత తొలగించారు. పేదల కోసం కేటాయించిన జాగాలను పేదలకు ఇవ్వకుండా ఎందుకు నచుతున్నారో పాలకులే చెప్పాలి.

మేము రెండు రెక్కలు తప్ప ఎలాంటి ఆస్తులు లేని పేదోళ్ళం. ఇంటి జాగా కోసం అడుగని అధికారి నేడు తిరుగని ఆఫీసు లేదు. మా కోసం కేటాయించిన ప్రభుత్వ జాగాలో గుడిసెలు వేసుకున్నాము తప్ప ఎవరి సొంత జాగా ఇమ్మనలేదు. చిన్న చిన్న పాకలో రెండు మూడు కుటుంబాలు ఉంటున్నాం. ప్రభుత్వం కరుణించి పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాం. ఉపవాసాలైనా ఉంటాం తప్ప ఆవాసాలను వదలబోం. ప్రభుత్వం అందించకపోతే గుండె ఆగినా గుడిసె జాగాలు వదలబోమని గుడిసె వాసులు అన్నారు.

**గుడిసెలను తొలగిస్తే ఊరుకోం**

మాకు రెండు రెక్కలు తప్ప వేరే ఆస్తులు లేవు. పొద్దస్తమానం కష్టం చేసి రాత్రిపూట తలదాచుకుందామంటే ఇల్లు లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గుడిసె వేసుకోవడానికి జాగా కేటాయించి పట్టా ఇవ్వగలరని కోరుతున్నాం.

**జయమ్మ, గుడిసె వాసురాలు**

**పాలకుల ఆస్తులను అడగడం లేదు**

మేము సొంత ఇంటి జాగా కోసం 20 ఏళ్లుగా ఆందోళన చేస్తున్నాం. మేము వాళ్ళ ఫామ్ హౌస్ లు అడగడం లేదు. ఇల్లు లేక చిన్నచిన్న పాకాలలో బతుకుతున్నాం.

**తూర్పర్తి తిరుపతమ్మ, గుడిసె వాసురాలు**





**ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి**



దిండి చింతపల్లి, బల్మూరు, మండల కేంద్రం చెందాయిపల్లిలో గుడిసెలు వేసుకొని పేదలు ఉంటున్నారు.ఈ భూముల నుంచి పేదలను తొలగించడానికి నాయకులు పోలీసులను వాడుకుంటున్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పేదలు వేసుకున్న జాగాలకు పట్టాలు అందజేయాలి. లేనిచో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తాం.

**వర్ధన్ పర్వతాలు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్**

## అంతర్జాతీయ స్థాయిలో మన్యంకొండ రోప్ వే

- దక్షిణ కొరియా కేబుల్ కార్‌లో ప్రయాణం
- మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

మన్యంకొండ దేవాలయం వద్ద రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నిర్మిస్తున్న రోప్‌వే ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అంతర్జాతీయ పర్యాటక అధ్యయనంలో భాగంగా ఆదివారం దక్షిణ కొరియాలో పర్యటిస్తున్న మంత్రి... ఆ దేశంలోని యాసూ నగరంలో ఉన్న ప్రఖ్యాత కేబుల్ కార్ రోప్ వే ను సందర్శించారు. పర్యటనలో భాగంగా కేబుల్ కార్‌ను పరిశీలించి అందులో ప్రయాణించారు. ప్రస్తుతం మన్యంకొండ వద్ద నిర్మాణంలో ఉన్న రోప్ వే స్విట్జర్లాండ్ తరహాలో అత్భుతంగా చేపట్టామని... యాసూ కేబుల్ కార్ ను సందర్శన తర్వాత ఈ రెండింటి కంటే ఇంకా అధునాతనంగా నిర్మిస్తామని తెలిపారు. దేశీయ పర్యాటకులతో పాటు విదేశీ పర్యాటకులను కూడా ఆకర్షించడమే లక్ష్యంగా మన్యంకొండ రోప్ వే నిర్మాణం ఉండనుం దన్నారు. కొండ దిగువన అలివేలు మంగ దేవాలయం, మెయిన్ రోడ్డుకు కుడి వైపు నుంచి కొండపైకి సుమారు కిలోమీటరు మేర రోప్ వే నిర్మించనున్న ఈ రోప్ వే వల్ల పర్యాటకులు, భక్తుల సంఖ్య మరింతగా పెరుగుతుందని, అందుకు అనుగుణంగా సకల సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. కొండ దిగువన పర్యాటకుల సౌకర్యం కోసం పెద్ద హరిత పర్యాటక హోటల్ కూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎంత ఖర్చు అయినప్పటికీ పేదల తిరుపతి మన్యంకొండను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. సంస్కృతీ సంప్రదాయాలు, ఎకో టూరిజం కేంద్రాలు, ఆధ్యాత్మిక కేంద్రాలకు తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఎంతో గుర్తింపు పొందిందన్నారు. సీఎం కేసీఆర్ పర్యాటక అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారని ఫలితంగానే అనేక పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయని పేర్కొన్నారు. కాగా... కరీంనగర్ మానేరు రివర్ ఫ్రంట్, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ రిజర్వాయర్లు, హైదరాబాద్ ట్యాంక్ బండ్ మరియు మహబూబ్ నగర్ ట్యాంక్ బండ్ సహా రాష్ట్రం లోని పలు చోట్ల పర్యాటక సొబగులను పెంచేందుకు దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. మంత్రి వెంట నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రజత్ కుమార్, పర్యాటకశాఖ ఎం.డి మనోహర్, ఉన్నారు.

## కొనసాగుతున్న స్కూల్ స్వీపర్ల రిలే నిరాహార దీక్షలు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

స్కూల్ చీపర్ల సమస్యలు పరిష్కరించాలని వెంటనే ప్రభుత్వం ఉద్యోగుల గుర్తించ నీ రాష్ట్ర అధ్యక్షులు జీ ఘటన డిమాండ్ చేశారు. ఆదివారం టీటీడీ కల్యాణ మండపం ముందు రిలే నిరాహార దీక్షలు 7వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఏ స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈ ప్రభుత్వం ఇప్పటికైనా సానుకూలంగా స్పందించి కనీసం వేతనం 27,000 ఇస్తూ చనిపోయిన స్థానంలో వారి వారసులకు పర్మానెంట్ పోస్ట్ ఇవ్వాలని రిటర్మెంట్ అయిన వారికి 15 లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలి. ప్రభుత్వం నిర్ణయించబడ్డ అటెండర్ల గాని రికార్డ్ అసిస్టెంట్ల గాని టీచర్స్ గాని ఏ విధంగా బెనిఫిట్ వస్తుందో అవన్నీ బెనిఫిట్లు స్కూల్ చీపర్లకు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని యెడల తెలంగాణ ఉద్యమంలో ఏ విధంగా పోరాటం చేసింద్రు అదే విధంగా ఊరు ఊర తిరిగి ఈ ప్రభుత్వం చేసిన మోసాలను ఊరు రా తిరిగి ఇల్లులు తిరిగి ప్రచారం చేస్తామని వారు హెచ్చరించారు ఈ ధర్నాలో ఈరోజు పాల్గొన్న వ్యక్తులు నారంపేట జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు దామరగిద్ద అధ్యక్షులు అంజి నారంపేట జిల్లా అధ్యక్షులు బాల గౌడ్ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్ వికారాబాద్ నాయకులు గౌస్ రంగారెడ్డి జిల్లా నాయకులు నరసింహులు దేవరకరుల జయమ్మ మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శి బాలనాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధుకు చివరి తేదీ నేడు

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండలం లోని కొత్తగా పట్టా చేసుకున్న రైతులకురైతుబంధు పథకం పొందేందుకు దరఖాస్తు చేసుకునేందుకు చివరి సోమవారం అని మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలము లో ఈ వానాకాలంలో మొత్తం రైతులు 22267 మందికి 22.50కోట్లు మంజూరు అయ్యాయని, అందులో కొత్తగా బుక్ లు 2042ఉండగా ఇప్పటివరకు 1632 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారనిఇంకా 410మంది ఉన్నారు. ఇంకా దరఖాస్తు చేసుకోని వారు రైతు బంధు కోసం ఆయా గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి, రైతు వేదికల వద్ద పట్టాదారు బుక్, ఆధార్ కార్డ్, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీలు, దరఖాస్తు ఫారాలు ఇచ్చి పేరు నమోదు చేసుకోవాలని ఇట్టి సదా అవకాశాన్ని మండల రైతులు చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా మండలములో పొడు పట్టాలు 213 మంది ఉన్నారు, వారు కూడా ఆధార్, బ్యాంకు ఖాతాలు ఇవ్వాలి ఆయన రైతులను కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుందజేత



నవతెలంగాణ -ఉప్పునుంతల

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయించిన సీఎం సహాయ నిధి చెక్కును బాలయ్యకు అచ్చంపేటలో ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఎంపీ పోతుగంటి రాములు ఆదివారం అందజేశారు. ఉప్పునుంతల మండలం పరిధిలో పిరాట్వాన్ పల్లి గ్రామానికి చెందిన లక్ష్మయ్య గౌడ్ తండ్రి బాలయ్యకి రూ.40 వేల రూపాయల చెక్కును ఎంపీ రాములు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఒకటవ వార్డుకు చెందిన పెబ్బేటి భీమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలను దర్శించుకున్న ప్రముఖులు

నవ తెలంగాణ- అలంపూర్

ఐదవ శక్తిపీఠం జోగులాంబ, బాలబ్రహ్మేశ్వర ఆలయాలను ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కే. కుష దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితోపాటు అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి కే. కవిత ఉన్నారు.



## ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు కోసం నేడు ధర్నా

మహబూబ్ నగర్ : పట్టణంలోని పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు, ప్రజా సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జిల్లాలో నెలకొన్న పలు ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోముందు జరిగే ధర్నాకు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కురుమయ్యా, డివైఎఫ్ఐ జిల్లా నాయకుడు భాను ప్రసాద్ ,ఐద్వాజిల్లా నాయకులు శ్రీ పద్మ సంయుక్తంగా కోరారు. ఇండ్లను తక్షణ అర్హులైన వారికి పంచాలని, నిరుపేదలైన ప్రజలకు నివాస స్థలాలు లేని వారికి 130 గజాల ఇంటి స్థలాలు ఇవ్వాలని ,సొంత ఇంటి స్థలం ఉన్నవారికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు ,కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇంటి నిర్మాణం కోసం ఇవ్వాలని, రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డులు సరఫరా చేయాలని, రేషన్ కార్డులు ఉండి కుటుంబ సభ్యుల పేర్లు లేని వారందరి పేర్లు నమోదు చేయాలన్నారు. రేషన్ షాపుల ద్వారా 14 రకాల వస్తువులు సరఫరా చేయాలని, గొర్రెల కాపరులకు నగదు బదిలీ ద్వారా డబ్బులు చెల్లించాలన్నారు.ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు పరచాలని, కూలీల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, రోజుకు 600 రూపాయలు కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు వివిధ వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో నూతన కలెక్టరేట్ కు తరలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ - మహమ్మదాబాద్

ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమైందని ఉమ్మడి గండీడ్ మండల ఎంపీపీ మాధవి రాజకుమార్ రెడ్డి, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామంలో జిల్లా పరిషత్ నిధులతో 5 లక్షల నిధులతో అండర్ డ్రైనేజీ పనులు వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాలు ఎన్నడు లేని విధంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసి దేశ చరిత్రలోనే కేసీఆర్ చిరస్థాయిలో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరికిటి వెంకట్రాంరెడ్డి, ఎంపిటిసి కోట్ల రాములమ్మ, ఉప సర్పంచ్ రామకృష్ణ,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు హనుమంత్ గౌడ్, నాయకులు సందొళ్ళ చిన్న హన్మయ్య, శీలం హన్మయ్య,పుట్టి శంకరయ్య, కోట్ల రాములు, కొండమొల్ల చిన్నయ్య తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మైసమ్మ దేవత తల్లి జాతర

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

కోరిన కోరికలు తీర్చే తల్లి భక్తులకు కొంగుబంగారంగా విరిసిన నాయనోని పల్లి మైసమ్మ దేవతను ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. మండల కేంద్రంలోని నాయనోని పల్లి గ్రామ శివారులో వెలసిన నాయనోని పల్లి మైసమ్మ దేవత జాతర ప్రతి ఆదివారం జరుగుతుంది. ఈ జాతరకు హైదరాబాద్, మహబూబ్నగర్, వనపర్తి, అచ్చంపేట, నాగర్ కర్నూల్ ,జోగులాంబ గద్వాల జిల్లాలలో నుంచే కాక ఆంధ్రలోని ,ఆత్మకూర్ , కర్నూల్ నుంచి కూడా అధిక సంఖ్యలో మైసమ్మ దేవతను దర్శించుకునేందుకు భక్తులు వస్తుంటారు. ఈ ఆదివారం 90000 మంది భక్తులు దర్శనం చేసుకుని ముక్కలు తీసుకున్నారని, ఉండే ఆదాయం లక్ష రూపాయలు వచ్చిందని సీఈవో రంగారావు తెలిపారు.

# దుక్కుల పొతం - సాగుకు ఊతం

- వ్యవసాయ అధికారి మహేష్ కుమార్

**ముఖాముఖి**



మండలంలో దాదాపుగా అన్ని గ్రామాలలో రైతులు దుక్కుల పొతం చేసే కార్యక్రమం పూర్తి చేసుకుంటున్నారు. దుక్కులు పోతం చేసుకోవడంతోనే ఖరీఫ్ లో సాగుకు భూతం అవుతుందని ఆయా గ్రామాల రైతులు విశ్వసిస్తారు. వ్యవసాయ పొలాలలో ప్రస్తుత వేసవిలో ఇగురొచ్చిన చెట్లను కొమ్మలను నరికి వేయడం ముండ్లను కంపలను ఏరివేసి ఎండిన కట్టెలను పోగు చేసి పొలంలో అక్కడక్కడ కుప్పలు పేర్చి (సిలుములు )మంటలు అంటించడంతో.. వేసవి దిక్కులు పొతం చేయడం ప్రారంభం అవుతుందని ఆయా గ్రామాల రైతులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా నైరుతి రుతుపవనాలు నేటికీ కనిపించకపోవడంతో వర్షాలు ఆలస్యమయ్యే అవకాశం ఉన్నదా అని రైతులు కొంత సంక్షేమంలో ఆలోచిస్తున్నారు. సకాలంలో ఖరీఫ్ ప్రారంభమైతే రైతులు ఎలాంటి చర్యలు సాగు పద్ధతులు పాటించాలో సంబంధిత బల్మూరు మండల వ్యవసాయ అధికారి మహేష్ కుమార్ నవతెలంగాణ ఇంటర్వ్యూలో వివరిస్తున్నారు.

నవతెలంగాణ -బల్మూరు

**నవతెలంగాణ : రైతులు ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు ఎలా సిద్ధమవ్వాలి?**



అధికారి: ప్రస్తుతం రైతులు ఉదయం సాయంత్రం సమయంలో కలియ దున్నుకోవాలి. మిట్ట మధ్యాహ్న సమయంలో ఎండలు విపరీతంగా ఉన్నందున రైతులు ఎండలకు తగిన జాగ్రత్తలు పాటించాలి. వడదెబ్బలు సోకకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ వ్యవసాయ దుక్కులను పొతం చేసుకోవాలి. గతంలో మాదిరి నాగళ్ళతో కాకుండా ట్రాక్టర్లతో దుక్కులను దున్నుకోవడం సదును చేసుకోవడం చేయాలి. దీంతో రైతులకు అధిక శ్రమతో పాటు వ్యవసాయ భూమి కూడా కలియ దున్నడం సులభం అవుతుంది. ఈ క్రమంలో రైతులు కొంత ఆర్థిక భారం భరించినప్పటికీ పంట దిగుబడిలో లాభాలను పొందవచ్చని అంటున్నారు.

**నవతెలంగాణ : ప్రస్తుతం రైతులు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి?**

అధికారి : ప్రస్తుతం వానాకాలం లో రైతులు ముఖ్యంగా పంటల సాగు సమయంలో రసాయన ఎరువులపైడే ఆధారపడకుండా సేంద్రియ ఎరువులను కూడా వాడి భూమిలో సరైన పోషకాలను పెంపొందించుకోవచ్చు. పచ్చి రొట్ట ఎరువులు మరియు నీటి వసతి ఉన్న రైతులు జీలగా జనుము మినుములు పొలంలో సాగు చేసిన పూత సమయంలో భూమిలో కలియ దున్నడం వలన ఎకరాకు 12 టన్నుల సేంద్రియ ఎరువులను వద్ధి చేసుకోవచ్చు. అవగాహనకు రైతులు దగ్గరలోని వ్యవసాయ సిబ్బందిని సంప్రదించవచ్చు.

**నవతెలంగాణ : ప్రస్తుతం మండలంలో ఏ మేరకు సాగు జరగవచ్చు?**

అధికారి :ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో 34 వేల నుండి 35 వేల ఎకరాల వరకు సాగు విస్తీర్ణం జరగవచ్చని అంచనా వేస్తున్నాము. 17 నుండి 19 ఎకరాలలో ప్రతి 8 నుండి 9 ఎకరాల్లో మొక్కజొన్న 45 ఎకరాలలో వరి సాగుకు యోగ్యంగా ఉన్నట్లు అంచనా వేయడం జరిగింది. రాగులు సజ్జలు వేరుసెనగ కందులు ఆముదం వంటి పంటలు కూడా అంతర పంటలుగా పైపంటలుగా సాగు చేస్తారు.

**నవతెలంగాణ: ఎరువులు విత్తనాలు కొనుగోలుపై రైతులకు ఎలాంటి జాగ్రత్తలు సూచిస్తారు?**

అధికారి: గ్రామాలలో రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో మరియు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో సంబంధిత డీలర్ల వద్ద కచ్చితంగా రసీదులను పొందాలి. నకిలీ విత్తనాలు గాని ఎరువుమందులను గాని అమ్మినట్లు సమాచారం ఉన్నచో తమకు తెలియచేయాలని డీలర్లపై తగురీత్యా చట్టపరమైన చర్యలకు సంబంధిత పై అధికారులకు తెలియజేయడం జరుగుతుంది. కావున రైతులు డీలర్లు జాగ్రత్తలు పాటించాలని తెలియజేయడమైనది.

# ప్రవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- మన ఊరు మన బడి పేరుతో సౌక్యరాలు ఏర్పాటు
- మినీ పార్క్ చెట్లు పెంపకం ఏర్పాటు
- 11.50 లక్షల వ్యయంతో పాఠశాల మరమత్తులు



నవతెలంగాణ- వీపనగండ్ల.

**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంతో పాఠశాల కొత్త రూపురేఖలు మారిపోయాయి. ప్రైవేట్ పాఠశాలకు తల తన్నే విధంగా రుపురేఖలు మారాయి. అందుకు నిదర్శనమే.**

వీపనగండ్ల మండలంలోని సంగి నేనిపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల. మన ఊరు మన బడి పథకం ఎంపిక అయ్యింది. రూ. 11: 50 లక్షల వ్యయంతో పాఠశాల మరమ్మత్తులు చేపట్టారు. మంచినీటి వాటర్ ట్యాంక్ ,టేబుల్స్, గ్రీన్ వాల్ బోర్డు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, మరమ్మతులు చేపట్టారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నిధుల నుంచి 19 వ్యయంతో బాలురకు, బాలికలకు మూత్ర శాలలు, మరుగుదొడ్లు నిర్మాణం కిచెన్ షెడ్, ప్రహరీ గోడ,మినీ పార్క్ చెట్లు పెంపకం ఏర్పాటు చేశారు. అదేవిధంగా పాఠశాల కు రంగులు వేయడం కొత్తగా అధునాతనంగా తీర్చిదియ్యారు. చక్కటి అనాధకరమైన పాఠశాలలో మరమ్మతులు చేసి రేఖలు మారిపోయాయి. దీంతో విద్యార్థుల తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఎంతో సంతోషంగా ఉన్నారు.

**అన్ని వసతులు కల్పించారు**



పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీరు టేబుల్స్, పచ్చని చెట్లతో పార్కు మౌలిక వసతులు ఏర్పాటు చేశారు.

**తరణిక,విద్యార్థిని**

**గతానికంటే భిన్నం**



మన ఊరు మనబడి పాఠశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేశారు. కొత్త వాతావరణం నెల కొన్నది. ప్రైవేట్ పాఠశాల దీటుగా వసతులు ఏర్పాటు చేశారు.

**భాను ప్రకాష్ విద్యార్థి**

**మంచి పరిణామం**



మన ఊరు మనబడి పథకం అమలు చేయడం మంచి పరిణామం. ఈ పథకం ద్వారా పాఠశాల రూపురేఖలు మారి పోయాయి.

**బాలిఈశ్వర్ ప్రధానోపాధ్యాయులు.**



## విశ్వబ్రాహ్మణలందరికీ లక్ష రూపాయలు ఇవ్వాలి

వనపర్తి : ప్రభుత్వం అందించబోతున్న లక్ష రూపాయలను అప్లై చేసుకున్న విశ్వబ్రాహ్మణులందరికీ ఆర్థిక సాయం అందజేయాలని విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు పరమేశ్వరచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని బ్రహ్మంగారి గుడిదగ్గర ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు పరమేశ్వరచారి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కుల వత్తులు చేసుకొని జీవించే విశ్వబ్రాహ్మణ జాతి వారైన వడ్ల, కమ్మరి, కంచరి, శిల్పి, స్వర్ణకార వృత్తులు చేసుకునే వృత్తుల వారందరికీ లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించాలని కోరారు..కార్యక్రమంలో సంఘం టౌన్ అధ్యక్షులు పి. వెంకటాచారి, నాయకులు ఎం. సత్యనారాయణ చారి, జిల్లా కోశాధికారి ఎస్.మాధవాచారి, జి.మల్లేష్ ఆచారి, హిమవంతు ఆచారి పాల్గొన్నారు.

## 15 వరకు బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు దరఖాస్తుల స్వీకరణ

నవ తెలంగాణ వనపర్తి : జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో 1వ, 5వ తరగతుల్లో అడ్మిషన్లు పొందేందుకు జూలై 15 వరకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిణి ఎ. నుషిత ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అడ్మిషన్లు పొందాలనుకున్న విద్యార్థుల తల్లిదండ్రులకు రూరల్ పరిధిలోని వారి సంవత్సర ఆదాయం లక్షా 50 వేలు ఉండాలని పేర్కొన్నారు. అర్బన్ పరిధిలోని వారి ఆదాయం రెండు లక్షల లోపు ఉండాలన్నారు. అభ్యర్థులు వనపర్తి జిల్లావాసులు అయ్యి ఉండాలన్నారు. అప్లికేషన్ ఫారాలు జిల్లా కేంద్రంలోని ఐడివోసి కార్యాలయంలోని 114వ రూంలో ఇవ్వాలని సూచించారు. 15వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు అప్లికేషన్లు స్వీకరిస్తారని, 20వ తేదీన డిప్పు ద్వారా విద్యార్థులకు సీట్ల కేటాయింపు ఉంటుందని పేర్కొన్నారు.

# కల్వకుర్తి కాంగ్రెస్ లో మొదలైన వర్గ పోరు..!

- రెండు గ్రూపులుగా చీలిపోయిన నాయకులు
- సుంకి రెడ్డికి అండగా నిలిచిన వివిధ మండలాల కార్యకర్తలు








నవతెలంగాణ- కల్వకుర్తి

అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్నడంతో కల్వకుర్తి నియోజకవర్గం లో రాజకీయాం ఒక్కసారిగా వేడెక్కింది. నిన్న మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీలో ఎదురులేదని భావించిన మాజీ ఎమ్మెల్యే వంశీ చంద్ రెడ్డికి పోటీగా మరో నాయకుడు కాంగ్రెస్ పార్టీలోకి రావడంతో నాయకుల మధ్య వర్గ పోరు మొదలయింది. ఐక్యత ఫౌండేషన్ ద్వారా గత ఎనిమిది నెలలుగా నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుల సూచన మేరకు ఇటీవల ఢిల్లీలో పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే సమక్షంలో రాఘవేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేవంత్ రెడ్డి తో పాటు మల్లు రవి, జూపల్లి కృష్ణారావు తదితర ముఖ్య నాయకుల ఆశీస్సులతో కాంగ్రెస్ లో చేరినట్లు సమాచారం. పార్టీలో చేరిన తర్వాత తొలిసారి కల్వకుర్తి నియోజకవర్గానికి సుంకి రెడ్డి రావడంతో వేలాది మంది పార్టీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గం కడ్తాల్ వద్ద ఘన స్వాగతం పలికారు. వందలాది వాహనాలలో కడ్తాల్ నుంచి కల్వకుర్తి వరకు సుంకిరెడ్డి అనుచరులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయన ర్యాలీ రాజకీయ వర్గాలలో చర్చానియంశం అయింది. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ర్యాలీకి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వెళ్ళవద్దు వంశీ చంద్ రెడ్డి అనుచరులు కార్యకర్తలకు సెల్ ఫోన్ సందేశాలు పంపినప్పటికీ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు అయ్యారు.

**-ఎమ్మెల్యేగా ఓడిన తర్వాత పత్తాలేని వంశీ చంద్ రెడ్డి**

2018 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వంశీచంద్ రెడ్డి ఓటమి పాలు కావడంతో అప్పటినుంచి నియోజకవర్గానికి అడప దడప వచ్చి వెళ్లారని విమర్శలు ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలలో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారానికి కూడా రాలేదు. పార్టీ అభ్యర్థులకు ఎలాంటి ఆర్థిక సహాయం అందించలేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే నియోజక వర్గంలోని వివిధ మండలాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వైపు వెళ్లారు. వంశీ చంద్ రెడ్డికి ముఖ్య అనుచరుడి గా ఉన్న మాజీ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి సైతం సుంకి రెడ్డి వైపు వెళ్లారు. కల్వకుర్తి మండలం లో పలు గ్రామాలకు చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు సుంకిరెడ్డి వైపు మొగ్గు చూపుతున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో సుంకి రెడ్డికి పార్టీ టికెట్ ఇస్తే విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## నేడు ధర్నాను విజయవంతం చేయండి



నవతెలంగాణ-చిన్నంబావి

మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జులై మూడవ తేదీన వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్రజా సమస్యలు పరిష్కరించాలని ధర్నా ఉంటుంది. ఈ ధర్నాకు చిన్నంబావి మండలంలో ఉన్న పేదలు ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలు, రేషన్ కార్డు లేని పేదలు, ఇండ్ల నిర్మాణం చేసుకొని ఇండ్ల బిల్లు పొందని పేదవారు అదేవిధంగా ధరణి వచ్చిన తర్వాత భూ సమస్యతో ఇబ్బందుల పడుతున్న రైతాంగం ఈ ధర్నాకు రావలసిందిగా రైతులకు కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చాక పెట్రోలు, డీజిల్ ,వంట గ్యాస్, కరెంటు చార్జీలు, నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచింది. వీటిని కొని తినలేని పరిస్థితిలో పేదలు జీవిస్తున్నారు. అర్ధాకలితో వ్యవసాయ కార్మికులు బ్రతికిడుస్తున్నారు. వ్యవసాయ కార్మికులకు రోజు వేతనం పెరగడం లేదు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2014 సంవత్సరం నుంచి కనీస వేతన జీవోను సవరించలేదు ప్రస్తుతం ధరలకు అనుగుణంగా వేతనం జీవోను సమీక్షించి కనీస వేతనాలను నిర్ణయించి రెవెన్యూ డిపార్ట్మెంట్ల ద్వారా గ్రామాల్లో సాటింపు చేసి విస్తృత ప్రచారం చేయాలని డిమాండ్ చేశారా అయినా పేదల కూలి రేట్లు పెంచాలని అర్హులైనటువంటి పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డబల్ బెడ్ రూమ్ లు నిర్మాణం అయినటువంటి వాటిని పేదలకు వెంటనే పంపిణీ చేయాలని ఇండ్లు నిర్మాణం చేసుకున్న వారికి గృహలక్ష్మి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు కేంద్ర ప్రభుత్వం పది లక్షల రూపాయలు ఇవ్వాలని, 57 సంవత్సరాల నిండిన ప్రతి వృద్ధుడికి పెన్షన్ మంజూరు చేసి 2016 నుంచి 3016 రూపాయలకు పెంచి ఇవ్వాలని, రేషన్ కార్డు లేని పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలని, ఉపాధి పనిలో రోజు కూలి ఆరు వందల రూపాయలు ఇచ్చి 200 రోజులకు పని దినాలు పెంచాలని, సీనియర్ మేటీలను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోవాలని రైతు భూ సమస్యల పరిష్కరించాలని మరియు చిన్నంబావి మండలంలో ఉన్న పెద్దదగడ, వెల్లటూరు గ్రామాలలో ఉన్న ప్రభుత్వ ఇండ్ల స్థలాల భూములను ఆ గ్రామాల్లో ఇండ్ల స్థలాలు లేని పేదలకు ఇండ్ల స్థలాల పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని చిన్నంబావి మండల కేంద్రంలో ఉన్న రత్నగిరి కాలనీలో రేషన్ షాపు నెలకొల్పాలని తదితర డిమాండ్లతో జులై మూడున వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉదయం 11 గంటలకు తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ధర్నా ఉంటుంది తప్పక చిన్నంబావి మండల పేదలు ఈ యొక్క ధర్నాకు వందలాది మంది కదిలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిఐటియు మండల కార్యదర్శి ఎం. వెంకటేష్ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎం. వెంకటస్వామి, సిఐటియు నాయకులు కనమోని శ్రీను, జింకలవెంకటేశ్వర్లు, జింకల మహేష్, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా : సీఐటీయూ



నవ తెలంగాణ- వనపర్తి

పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని కోరుతూ వనపర్తి ఆర్.డి.ఓ కార్యాలయం నుంచి వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు సోమవారం ఉదయం 11 గంటలకు ప్రదర్శన ప్రారంభమై జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు అన్నారు. తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోపాల్‌పేట మండలం, తాడిపర్తిలో పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్ సమస్య పరిష్కారం చేయాలని ఎం. కురుమయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలు విడుదల చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. జిల్లాలోని పేదలందరికీ ఇండ్ల సమస్య పరిష్కారం చేయాలన్నారు. వనపర్తిలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ విచారించి 2008 అక్టోబర్లో ఇచ్చిన ఇండ్ల స్థలాల పట్టాదారులకు స్థలం చూసి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పది లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద ఐదు లక్షలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. వనపర్తి పట్టణంతో పాటు జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటి స్థలం ఉన్న వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 15 లక్షలు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలన్నారు. ఇంటి స్థలం ఇచ్చి 15 లక్షలు ఇవ్వాలని కోరారు. పట్టణంలోని సర్వే నెంబరు 974 లో పీర్లగుట్ట, మబ్బుగుట్ట, అప్పాయిపల్లి శివారు సర్వే నెంబరు 143, 145లలో 2007-08లో వామపక్షాల పోరాట ఫలితంగా 685 మందికి ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చారన్నారు. వారికి స్థలాలు చూపలేదని, ఇప్పటికైనా సర్వే చేయించి హద్దులు చూపించాలన్నారు. ఇంటి నిర్మాణానికి 15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చిట్యాల రోడ్డులో గతంలో పేదలకు ఇళ్లస్థలాలకు పట్టాలిచ్చారని, అదే స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారన్నారు. వారందరికీ ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. కాబట్టి వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. పీర్లగుట్టలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, అప్పయ్యపల్లి శివారులో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఖాళీగా ఉన్న వాటిని ఈ పట్టాదారులకు, అర్హులైన పేదలకు అప్పగించాలన్నారు. మబ్బుగుట్టలో చదరం చేయించి వసతులు కల్పించి ఇంటి నిర్మాణం కోసం 15 లక్షలు ఇవ్వాలన్నారు. శాంతినగర్ కాలనీ ఎనిమిదో వార్డులో పేదలు 15 ఏండ్లుగా ఇండ్లు నిర్మించుకొని ఉన్నారని తెలిపారు. కొందరికి పట్టాలు ఉన్నాయని, కొందరికి పట్టాలు లేవని, వారికి హక్కు పత్రాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం చేయాలని, విద్యుత్తు, రోడ్లు, నీటి వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. చెంచు కాలనీ సూర్య చంద్ర స్కూల్ దగ్గర 30 కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. గతంలో పాత కోర్టు వెనకాల దాదాపు 30 సంవత్సరాలు నివసించారన్నారు. ఇక్కడ నుంచి అక్కడ వెళ్లి ఐదేళ్లు అవుతుందన్నారు. వారికి స్థలాలు లేవని, కాబట్టి ప్రభుత్వం నిరుపేదలైన చెంచు వాళ్లకు స్థలం చూయించి ఇంటి నిర్మాణానికి డబ్బులు ఇవ్వాలన్నారు. లేదా డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని కోరారు. బుడగ జంగాల కాలనీలో బుడగ జంగం కష్టయ్య ఇల్లు రోడ్డుకు అడ్డం ఉందని కూల్చివేశారని గుర్తు చేశారు. రెండు గదుల ఇల్లు నేలమట్టమయిందని, వారికి ఎలాంటి సహాయం అందించలేదన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయం అందించి ఖాళీగా ఉన్న స్థలంలో ఇల్లు నిర్మాణానికి తోడ్పాటు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు గట్టయ్య, సుందరయ్య, బుడ్డయ్య, మన్యం, సాయులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంఘాలు వామ పక్షాలు పోరాటాల ఫలితండానే పోడు భూముల హక్కు పత్రాలు

- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బాల్య నాయక్



నవ తెలంగాణ - పానగల్

తెలంగాణ గిరిజన సంఘం, వాముపక్షాల పోరాటాలు ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం వనపర్తి జిల్లాలో పెద్దమందడి, ఘనపూర్ వనపర్తి మండలకు మండలాలకు 481 ఎకరాల 415 లబ్దిదారులకు హక్కు పత్రం రావడం జరిగిందని గిరిజన సంఘం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బాల్య నాయక్ అన్నారు. ఆదివారం పాన్‌గల్ మండల కేంద్రంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారంజిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ గిరిజన సంఘం వామపక్షాలు పోడుభూములకు, హక్కు పత్రాలు ఇవ్వాలని దీర్ఘక కాలం పోరాటం ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం పోడు భూముల హక్కు పత్రాలు ఇవ్వడం జరిగిందని వారు గుర్తు చేశారు. వనపర్తి జిల్లాలో నాలుగు మండలాల్లో సుమారు 1500 ఎకరాలకు 5 వేల పైగా దరఖాస్తులు చేసుకున్నారు. కేవలం వనపర్తి జిల్లాలో పెద్దమందడి, ఘనపురం , వనపర్తి మూడు మండలాలు మాత్రమే 481 ఎకరాలకు 415 మంది రైతులకు హక్కు పత్రాలు ఇవ్వడం జరుగుతుందని వారన్నారు. పాన్గల్ మండలంలో 275 ఎకరాలకు ఐదు గ్రామాల రైతులు దరఖాస్తులు సుమారు ఎనిమిది ఎనిమిది వందలు మంది దరఖాస్తు చేశారని తెలిపారు. ఏ ఒక్క ఎకరా కూడా హక్కు పత్రం యువకపోవడం సూచనయమన్నారు. ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి గారు పూర్ భూములు పెట్టుకున్న దరఖాస్తులకు పట్టాలిస్తామని ప్రకటించి 30 శాతం మంది మాత్రమే పట్టాలు ఇవ్వడం సరైన విధానాలు కాదని వారు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇవ్వడంపై గిరిజన సంఘం తరపున అభినందనలు తెలిపారు. కానీ 2006 చట్టం ప్రకారం దరఖాస్తు పెట్టుకున్న ప్రయోజనం చేయలేదని తెలిపారు.

## సాగునీటి రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతి దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే



నవతెలంగాణ - అయిజ

కోటి ఎకరాలకు నీరు అందేలా ప్రాజెక్టులు రూపొందించారన్నారు . సాగునీటి రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతి దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే డాక్టర్.వి.యం అబ్రహం అన్నారు .అందుకే 82 లక్షల రూపాయల తో ఆర్ డి ఎస్ కేనాలు లో జంగిల్ కటింగ్,షీల్డ్ మరియు స్ట్రక్చర్స్ ఆధునీకరణ పనులకు ఆదివారం రోజున భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అయిజ మండలం సింధనూర్ గ్రామం వద్ద ఆర్ డి ఎస్ 42 కిలో మీటర్ దగ్గర నుండి 65 కిలో మీటర్ వరకు 82 లక్షల రూపాయల తో జంగిల్ కటింగ్,షీల్డ్ మరియు , స్ట్రక్చర్స్ ఆధునీకరణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన అలంపూర్ శాసన సభ్యులు డాక్టర్.వి.యం.అబ్రహం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రపంచమే అబ్బురపడేలా కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు.వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు సర్కార్ నడుం బిగించింది. ఈ నేపథ్యంలో రైతుల అభివృద్ధే ధ్యేయంగా మేము పని చేస్తున్నాం. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు వ్యవసాయంలో కొత్త విధానాలపై అవగాహన కల్పిస్తూ.. లాభదాయ దిశగా ముందుకు తీసుకెళ్తున్నాం.. అదేవిధంగా సీఎం కెసిఆర్ రైతు దేశానికి వెన్నుముక రైతు బాగుంటే దేశం బాగపడుతుంది అనే నినాదంతో అబ్కీబార్ కిసాన్ సర్కార్ అంటూ దేశ రైతులకు న్యాయం చేయాలని టీఆర్ఎస్ పార్టీ నీ బీఆర్ఎస్ పార్టీ గ రూపాంతరం చేశారని అలంపూర్ నియోజక వర్గ రైతులకు చిన్నోనిపల్లి రిజర్వాయర్ పూర్తయితే దాదాపు 25 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది అలాగే సీఎం కేసీఆర్ 368 కోట్ల రూపాయలతో మల్లమ్మ కుంట రిజర్వాయర్ కూడా మంజూరు చేశారు త్వరలోనే ల్యాండ్ సేకరణ పూర్తయి పనులను మొదలుపెడతారు ఆర్ డి ఎస్ కేనాలు కు చివరి ఆయకట్టు వరకు నీరు అందించడమే తన అంతిమ లక్ష్యం అని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రజా ప్రతినిధులు మరియు వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు మరియు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మరియు ఆర్ డి ఎస్ అధికారులు మరియు అజయ్ అన్న సేవా దళం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు..

# నిరీక్షణ..


**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో 2018లో ఇచ్చిన హామీలను నిరుద్యోగ భృతి ఒకటి దీన్ని ప్రకటించిన ఆచరణకు నోచుకోలేదు బడ్జెట్ కేటాయించిన కరోన కారణంగా ఆచరణకు నోచుకోలేదు. 2018లో నిరుద్యోగ భృతి కింద ప్రతినిరుద్యోగికి 3016 ఇస్తామని హామీ ఇచ్చింది కానీ , హామీ నిరీక్షణ గానే మిగిలిపోయింది.**

- మిగిల్చిన నిరుద్యోగ భృతి
- అమలుకు నోచుకోని నిరుద్యోగ భృతి..
- "రాష్ట్రంలో 25 లక్షల మంది నమోదు.
- ఆత్మహత్యలకు పాల్పడుతున్న యువత.
- ఆదరణకు నోచుకోని స్వయం ఉపాధి.




నవ తెలంగాణ- ఆత్మకూరు.,

నిరుద్యోగానికి పెరగడానికి గల కారణాలు జనాభా పెరుగుదల, పరిశ్రమలలో వస్తువుల తయారు చేయడంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం రావడం, తక్కువ పారిశ్రామికీకరణ కావడం, కుటీర పరిశ్రమలు లోపించడం ఇలాంటి కారణాలతో నిరుద్యోగం పెరుగుతుంది. ఇట్టి నిరుద్యోగాన్ని నిర్మూలించేందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టిన అవి ఆచరణకు నోచుకోవడం లేదు. స్వయం ఉపాధి శిక్షణ కోసం పెట్టిన అవి అంతగా ఉపయోగపడడం లేదు, అలాగే స్వయం ఉపాధి కోసం వివిధ బ్యాంకులు రుణ సదుపాయం ఇస్తున్నప్పటికీ బ్యాంకు వారు నియమ నిబంధనలు పెట్టడం సెక్యూరిటీని ఇవ్వడం వాటితో యువత ముందుకు రావడం లేదు. కొందరు యువకులు వివిధ వ్యాపారాలు చిన్న చిన్న షాపులు, ఫోన్ రిపేరు, వివిధ షాపులలో చిన్న ఉద్యోగాలు చేస్తూ తమ జీవనాన్ని కొన సాగిస్తున్నారు. పరీక్షలు రాసి ఉద్యోగం సంపాదించు కోవాలి అని అనుకున్న వారు, సంవత్సరాల కొద్ది కష్టపడి పరీక్షలు రాస్తే అవి కూడా పేపర్ లీకేజీ కావడంతో ఆందోళనకు గురవుతున్నారు. తిరిగి పరీక్ష రాయడానికి నిస్సహాయత వ్యక్త పరుస్తున్నారు.తిరిగి ఇంటి దగ్గర చేరి అట్టి ఆందోళ నతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ భృతికి 3600 కోట్ల అవసరమవుతాయి అని అంచనా వేయడం జరిగింది.అయితే 2019 బి20 ఆర్థిక సంవత్సరంలో 18,800 కోట్లు కేటాయించారు. అయితే కరోనా కారణంగా నిరుద్యోగుల లెక్క తేల్చడంలో ఆలస్యం తో ఆచరణ నోచుకోలేదు. కరోన కారణంగా పెరిగిన నిరుద్యోగిత., చాలా ప్రైవేట్ కంపెనీలు కరోనా సమయంలో ఉద్యోగులను తొలగించడంతో నిరుద్యోగుల సంఖ్య పెరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ నందు 25 లక్షలు మంది నమోదు చేసుకున్నారు.



**ఎలాంటి హామీలు ఇవ్వలేదు.**

ఇంకా చాలా పార్టీలు రాబోయే ఎన్నికలకు నిరుద్యోగులకు హామీ ఎలాంటి హామీలు ఇవ్వలేదు. "ప్రస్తుతం స్వయంగా టీ కొట్టు నిర్వహిస్తున్నాను."

బిరమేష్,
బిఎస్.సి.,టి టి.సి.,

**కాంగ్రెస్ ఆకర్షణ ఫలిస్తుందా?**

అన్ని రాజకీయ పార్టీల కంటే ముందుగా కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్ పేరుతో తాము ప్రభుత్వం లోకి వస్తే తాము చేసే పనుల గురించి వివరించింది. ప్రధానంగా ఐదు అంశాలు ప్రకటించింది ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు నెలకు 25 వేల పెన్షన్ ఇస్తామని ,అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ,ప్రతి నిరుద్యోగించి నెలకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని, ప్రభుత్వ ,ప్రైవేటు కంపెనీలలో 75శాతం ఉద్యోగాలు స్థాని కులకు ఇస్తామన్నారు. అలాగే యువతకు పది లక్షలు వడ్డీ లేనిరుణాలు ఇస్తామని, మహిళా సాదరికత లో భాగంగా 18 సంవత్సరాల పైబడి వారికి ఉచితంగా ఎలక్ట్రికల్స్ స్కూటర్ ఇస్తామని పేర్కొన్నది.

**నెలకు పదివేల తో పనిచేస్తున్నాను."**



" ప్రస్తుతం ఓ ఎలక్ట్రానిక్ షాప్ నందు నెలకు పదివేల తో పనిచేస్తున్నాను."

బివెంకటేష్,
బీఎస్సీ బిఈడి.,

**చాలామంది నిరుద్యోగులుగా మారినారు.**



"ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టు కోలేక పోయింది. కావున చాలామంది నిరుద్యోగులుగా మారినారు.

బి సతేందర్ ,
నిరుద్యోగుల సంఘం అధ్యక్షులు, వనపర్తి.

## బీఆర్ఎస్ లోకి మాజీ సర్పంచ్ కుమారుడు చేరిక

నవ తెలంగాణ కృష్ణ

బీఆర్ఎస్ లోకి మాజీ సర్పంచ్ కుమారుడు బాలరాజ్ చేరారు. మండల పరిధిలోని ముడుమల్ గ్రామ మాజీ సర్పంచ్ కుమారుడు బాలరాజ్ ఆదివారం బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు, స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మరియు సుచరిత రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, కేసీఆర్ చేసే సుపరిపాలన, గ్రామాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చూసి పార్టీలో చేరానని బాలరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మోనేష్, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మైనారిటీ లబ్ధిదారులకు గృహ లక్ష్మీ పథకం అమలు చేయాలి



నవతెలంగాణ- నారాయణపేట టౌన్

మైనారిటీ కాలనీ లబ్ధిదారులకు గృహ లక్ష్మీ పథకం అమలు చేయాలని సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా పార్టీ జిల్లా కార్యదర్శి బి.రాము, పివైఎల్ నాయకులు కాశీనాథ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో ఆదివారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉట్కూరు మండల పరిధిలోని వల్లంపల్లి శివారులో గల 67, 48 సర్వే నంబర్లు పేద ప్రజలకు నాటి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. వారికి 67 సర్వే నంబర్లు కొన్ని ఇండ్లు చెత్తులేవా లు కట్టించడం జరిగిందని అదేవిధంగా 48 సర్వే నంబర్లు ప్లాట్లు చేసి పట్ట సర్టిఫికెట్లు ఇచ్చారని అన్నారు. నేటి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో మైనార్టీ కాలనీవాసుల ప్లాట్లను తొలగించి నిర్మాణాలను కూల్చివేశారు.ఈ రెండు సర్వే నంబర్ల లో మొత్తం ఒక్క వెయ్యి మందికి ప్లాట్లు ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ఈ సర్వే నంబర్లు ఉన్న నిరుపేదలైన మైనార్టీలు బీసీలు చిన్నచితిక పని చేసుకుని అనేకమంది నిరుపేదలకు ఆ ప్లాట్లు నమ్ముకొని ఉన్నారు. నేటికీ రూములలో జీవితం కొనసాగిస్తున్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వ అధికారులు ఆ ప్లాట్ ను స్వాధీనం చేసుకొని ప్రభుత్వ ఆఫీసులు కట్టాలని ప్లాన్లు వేసింది. ఇకనైనా అధికారులు లబ్దిదారులకు కరెంటు, మంచినీళ్లు, రోడ్లు సౌకర్యాలు కల్పించాలన్నారు. అదేవిధంగా ప్లాట్ లో ఉన్న ప్రతి ఒక్కరికి మూడు లక్షలు ఇచ్చి ఇల్లు కట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చే గృహ లక్ష్మీ పథకంలో మైనార్టీ కాలనీ, చిట్టెం నర్సిరెడ్డి కాలనీ వాసులకు అవకాశం కల్పించి గృహలక్ష్మి స్కీమును వెయ్యి మందికి అమలు చేసి ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలన్నారు.కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, జిల్లా నాయకులు అడ్వకేట్, కాలేశ్వర్, పి ఓ డబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జయ లక్ష్మి, పార్టీ జిల్లా నాయకులు రాము,మండల కార్యదర్శి బి నర్సింలు, పార్టీ సీని యర్ నాయకులు రామకృష్ణ, శివాజీ, మైనార్టీ కాలనీ అధ్యక్షులు సాదిక్, సలీం, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి సౌజన్య, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మి, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు, సునీత, మంజుల, చంద్రకళ,పార్టీ టౌన్ సహాయ కార్యదర్శి అంజి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సాయి, ప్రజాపంతా పార్టీ టౌన్ నాయకులు నాయకులు నజీర్, జిలాని, అహ్మద్, తాయార్ బాయ్, నాగమ్మ, మున్ని బేగం, రాధమ్మ ఆశ, కవిత, సంతోష్, పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం

# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నాగర్‌కర్నూల్, కల్వకుర్తి

నాగర్‌కర్నూల్, జిల్లా

సోమవారం 03 జూలై 2023



## నేడు ధర్నాను జయప్రదం చేయండి



నవ తెలంగాణ- వంగూరు

నేడు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరగబోయే ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు వంగూరు మండలంలోని దిండి చింతపల్లి వెంకటాపూర్ సర్వారెడ్డిపల్లి కొండారెడ్డిపల్లి ఉప్పల పహాడ్ సర్వారెడ్డిపల్లి తండా కోనేటి పూర్ గ్రామాలలో ఇండ్ల స్థలాలు ఇవ్వటానికి స్థలాలు ఉన్నప్పటికీ కూడా పేదలకు అందియకుండా అధికారులు పాలకులు నిర్లక్ష్యం చేయడంపై జిల్లా అధికారులు దృష్టి సాధించాలని వారు కోరారు. అదేవిధంగా డబల్ బెడ్ రూములు, 3 లక్షలకు బదులుగా 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి పింఛనులు రేషన్ కార్డులు అందించాలని అన్నారు. కావున వివిధ ప్రజా సంఘాల నాయకులు అర్హులైన ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు

## పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

- బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు ...



నవతెలంగాణ – అచ్చంపేట రూరల్

పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ప్రభుత్వ విప్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం నాడు అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 10లక్షల 4 వేల రూపాయల విలువైన 28 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, 4 లక్షల రూపాయల విలువైన 2పార్టీ ప్రమాద భీమా చెక్కలను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల అభ్యున్నతి, అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, వారికి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తున్నారని అన్నారు. ఉప్పునుంతల మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన చింతల సైదులు %బా/శీ% బసవయ్య, అదే విధంగా అచ్చంపేట పట్టణంలోని 3వ వార్డుకు చెందిన బండారు రమేష్ ప్రమాదవశాత్తు మరణించగా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన ఒక్కొక్కరికి రూ. 2లక్షల చెక్కు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణించిన ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచించి పార్టీ ప్రమాద బీమా లను రూపొందించి వారికి ఆర్థిక సహాయం అందిస్తూ అండగా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, చెక్కు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ -వంగూరు

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో 32 లక్షల స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ నిధులతో అభివృద్ధి పనులు, అదేవిధంగా పొలాలకు వెళ్లే మార్గంలో 10 లక్షలతో నిర్మాణం , కల్వర్టు వంటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి చేయటంలో నా దృష్టికి వస్తే వెంబడే స్పందించి నా నిధుల నుండి కూడా చేయిస్తానని అన్నారు . గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనిస్తూ, ప్రతి గ్రామంలో కావలసిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, తదితర అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజలకు సుపరిపాలన అందిస్తుందన్నారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తోడ్పాటు అందిస్తూన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి కల్వకుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ మంద రాజేందర్ రెడ్డి జిల్లా కోఆప్షన్ సభ్యులు హమీదు పి ఎస్ సి ఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి వైస్ ఎంపీపీ సంధ్య నరసింహారెడ్డి అంకు సురేందర్ ధర్మారెడ్డి నరసింహ ఆంజనేయులు లక్ష్మణ్ టిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ హాస్పిటల్ లో 20 కిలోల కాంతి కి చికిత్స





నవతెలంగాణ కందనూలు

నాగర్కర్నూల్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో గల విజయ నర్సింగ్ హోమ్ లో ఆదివారం కల్వకుర్తి మండలం లింగస్వామి పల్లి గ్రామానికి చెందిన నాగమ్మ 65 గత సంవత్సరం కాలంగా కడుపునొప్పి తో బాధపడుతూ నాగర్ కర్నూల్ లోని చుట్టుపక్కల ఆసుపత్రుల్లో ఎవరు ఆపరేషన్ చేయడానికి నిరాకరించడంతో చివరికి విజయ హాస్పిటల్ డాక్టర్ ను సంప్రదించారు డాక్టర్ రమేష్ చంద్ర జర్నల్ సర్జన్ ఆధ్వర్యంలో కోసర్జన్ రాజకుమార్ మరియు మత్తు డాక్టర్ ప్రభు రమేష్ అశోక్ అమృత శ్రీకాంత్ శ్రీశైలం హాస్పిటల్స్ సిబ్బంది తో కలిసి చస్రా చికిత్స చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కాంతి చాలా అరుదుగా ఉంటుందని ఇది దాదాపుగా 20 కేజీల వరకు ఉంటుందని తెలిపారు ప్రస్తుతం పేషెంట్ ఆరోగ్యంగా నిలకడగా ఉందని తెలిపారు.

## నాగర్ కర్నూల్ జిల్లాలో ఘోర ఘటన

- రెండుగా తులా తునకలైన కంప్రెషర్ ట్రాక్టర్
- డ్రైవర్ అక్కడికక్కడే మృతి, మరో వ్యక్తి పరిస్థితి విషమం

అచ్చంపేట రూరల్ : బండరాలను బ్లాస్టింగ్తో పేల్చే కంప్రెసర్ ట్రాక్టర్ పేలడంతో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా మరొక వ్యక్తి పరిస్థితి ఆందోళనకరంగా మారిన ఘటన ఆదివారం నాడు నాగర్ కర్నూల్ జిల్లాలోని పదర మండలంలో చోటుచేసుకుంది. పేలుడు ఘటనలో ట్రాక్టర్ రెండు భాగాలుగా తునా తునకలుగా పేలాడంతో రహదారి పై బీతావాహరణ పరిస్థితి చోటుచేసుకుంది. పదర మండలం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి. తిరుపతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హాజీపూర్ గ్రామానికి చెందిన డ్రిల్లింగ్ డాక్టర్ హాజీపూర్ నుండి పదరా మండలంలోని రాయల గండి తాండ సమీపంలో వెళుతుండగా ట్రాక్టర్లోలో ఒక్కసారిగా మంటలు చెలరేగి భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో ట్రాక్టర్ రెండు భాగాలుగా విడిపోయి తునా తునకలైపోయిందని అన్నారు. ట్రాక్టర్ డ్రైవర్ బాబు ఘటన స్థలంలో అక్కడికక్కడే చనిపోగా, డ్రైవర్ పక్కన కూర్చున్న హాజీపూర్ గ్రామానికి చెందిన మరో వ్యక్తి పుల్లయ్య తీవ్ర గాయాల పాలవడంతో 108 అంబులెన్స్ ద్వారా అచ్చంపేట ప్రభుత్వాసుపత్రికి మెరుగైన చికిత్సకు పంపినట్లు తెలిపారు. ట్రాక్టర్లో మంటలు చెలరేగి పేలుడు శబ్దం రావడంతో చుట్టుపక్కల వ్యవసాయదారులు ఒక్కసారిగా ఉలికిపడి సంఘటన స్థలానికి చేరుకొని తమకు సమాచారం అందించిన వెంటనే ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టడం జరిగిందని, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఘటనలో బాధితులు ఇద్దరు కూడా హాజీపూర్ గ్రామస్తులు కావడంతో గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి.



## అంబగిరికి రోడ్డు.. ఆగినట్టేనా ఎమ్మెల్యే సారు..!?

- శంకుస్థాపనకే పరిమితమా..
- త్వరితగతిన పనులు పూర్తి హామీ ఏమాయే..
- నల్లచెరువు కట్టపై ప్రమాదకరంగా ప్రయాణం
- వర్షాలు వస్తే రాకపోకలు ఆగినట్టే

'గ్రామీణ ప్రాంతాల కనీస అవసరం రోడ్డు సౌకర్యమనీ.. నిత్యావసర మరియు అత్యవసరమైన ఈ గ్రామీణ రోడ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికి ఆచరణలో గ్రామీణ ప్రాంతాల రోడ్ల నిర్మాణం అనంతదూరంలో ఉన్నట్టు అనిపిస్తుంది. గ్రామీణ రోడ్ల నిర్మాణంలో భాగంగానే మారుమూల గ్రామాలకు రోడ్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పదేపదే ప్రకటి స్తుంటారు. అయినప్పటికీ గత తొమ్మిదేళ్లుగా మా గ్రామానికి రోడ్డ సౌకర్యం లేదని అనేక ఇబ్బందులు పడుతున్నామని మండల పరిధిలోని అంబగిరి గ్రామ ప్రజలు మరియు అంతవరం గ్రామస్తులు అచ్చంపేట ఎమ్మెల్యేను ఎన్నో సందర్భాలలో అడుగుతున్నామని, అయినా తమకు నిరాశే మిగిలిందని వాపోతున్న గ్రామస్తులవివరాలమెరకు నవతెలంగాణ కథనం.




నవతెలంగాణ -బల్మూరు

మండలంలోని అనంతవరం గ్రామ నుండి అంబగిరి గ్రామానికి పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి 2021 లో 100 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆర్భాటంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. రెండున్నర ఏండ్లు కావస్తున్నప్పటికీ నేటికీ పనులు కాదు కదా .. కనీసం పనులు ప్రారంభించలేదని ఆయా గ్రామాల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. నల్లచెరువు కట్ట మీదుగా వెళ్లాలంటే ఎంతో ఇబ్బందులు పడుతున్నామని, వర్షాకాలం వచ్చిందంటే రాకపోకలే ఒక సమయంలో బంధవుతాయని .. బస్సులు నడవక ఆటోలు తిరగక బైకులపై వాహనం ప్రమాదకరంగా మారుతుందని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. ఇదిలా ఉండగా అంబగిరికి రోడ్డు పనులు ఆగినట్టేనా సారు అంటూ.. శంకుస్థాపనలకే పరిమితమైన రోడ్డు పనులా సారు అని.. త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయిస్తామన్న ఎమ్మెల్యే గారు మీ హామీ ఏమైందని.. నల్లచెరువు కట్ట పై ప్రయాణాలు చేయాలంటే భయం భయంతో ప్రయాణిస్తున్నామని.. ఇప్పటికైనా ఎమ్మెల్యే గారు చొరవ చూపి అనంతవరం మీదుగా అంబగిరి గ్రామము రోడ్డు పనులను మెరుగుపరచాలని నల్లచెరువు కట్టను బాగు చేయించి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయించాలని అనంతవరం అంబగిరి గ్రామాల ప్రజలతోపాటు ఆయా మార్గం గుండా వెళ్లే ఇతర గ్రామాలు ప్రజలు కూడా కోరుతున్నారు.



## పట్టాలు ఇచ్చేంత వరకు వెనక్కి తగ్గమంటున్న పేదలు



నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండల కేంద్రంలోని గుడిసెలు వేసుకున్న పేద ప్రజలందరికీ పట్టాలు ఇవ్వాలని పట్టాలి ఇచ్చేంతవరకు వెనక్కి తగ్గేదే లేదని తెలిసి చెప్పిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ అన్నారు. సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాల కోసం గుడిసెలు వేసుకున్న పేదలందరితో కలిసి సమావేశం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంట్లవెల్లి 22, 27 సర్వే నెంబర్లలో 14 ఎకరాల 36 గంటల భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలాల కోసం గత కొన్ని సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి నేటికీ పంచకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించి ఇస్తామని ఆర్భాటంగా ప్రచారం చేసింది తప్ప ఆచరణలో అమలు చేయడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించి ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేయడం తగదు అన్నారు, ఎన్ని ఆటంకాలు ఎదురైనా పేదలకు ఇళ్ల స్థలం వచ్చేవరకు ఎర్రజెండా అండగా ఉంటుందని ఆయన పేదలకు భరోసా ఇచ్చారు. పేదలు వేసుకున్న గుడిసెల లబ్ధిదారులకు పట్టాలిచ్చి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పేదలకు ఇంటి జాగా ఇచ్చేవరకు పేదలందరిని ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతు, నాయకులు శ్రీనివాసులు, రామకృష్ణ, ప్రమీల, రాము, రమణమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువుల ధరల తగ్గించాలి

నవ తెలంగాణ - అచ్చంపేట

నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలపై మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద మహిళలతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు రోహిణి రెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకుడు, కాంగ్రెస్ సీనియర్ నేత గంగాపురం రాజేందర్లు ఈ సందర్భంగా మాట్లాడారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరగంతో, సామాన్యుడికి నిత్యాసర వస్తువులు కొనలేక తీవ్రమైన ఇబ్బందులు పడుతూ... ఆకలితో అలమటిస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజలపై అధిక మొత్తంలో భారాన్ని మోపుతూ ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

గ్యాస్ సిలిండర్లు, కూరగాయలు, పప్పు ఉప్పు, నూనె పలు రకాల నిత్యవసర వస్తువులు పై విపరీతమైన ధరలు పెరగంతో సామాన్య ప్రజలపై మోపడం ఏమైనా చర్య సిగ్గచేటు అన్నారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించాలి...కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో ఉన్నటు వంటి విఆర్ఎస్ ప్రభుత్వం రెండు కలిపి కరెంటు చార్జీలు, గ్యాస్ ధరలు, నిత్యవసర వస్తువులు పెంచడం మూలాన ప్రజలు ఇబ్బందుల పాలయి గురవుతున్నారనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో లింగాల ఎంపీపీ లింగమ్మ , మహిళ కాంగ్రెస్ మండల అధ్యకురాలు సుశీల, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సయ్య యాదవ్, కౌన్సిలర్లు గౌరీ శంకర్, నూరి బేగం, చిట్టెమ్మ , మాజీ సర్పంచ్ అంజమ్మ, ఇందిరమ్మ , మాజీ ఎంపీపీ రామనాథం , వైస్ ఎంపీపీ ప్రణీత , కషాన్న యాదవ్, హరి నారాయణ గౌడ్, నర్సయ్య యాదవ్, గ్వాస్, విష్ణు,యుగందర్ గౌడ్, ఖదీర్ ,మల్లికార్జున్, మహబూబ్ అలీ,రాఘవులు,గణేష్ ,ముత్యాలు, బాబా,వెంకటయ్య, యూత్ అజయ్, వినోద్ , సాయి, చెన్నకేశవ తదితరుల ఉన్నారు.

## పెంటోని చెరువు కింద పాట కాల్వలు మరమ్మత్తు చేయాలి



నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని పాలెం పెంటోని చెరువు కింద దాదాపుగా వెయ్యి ఎకరాల సాగు పొలం ఉంది. కానీ ప్రస్తుత పరిస్థితులలో 50 శాతం మాత్రమే రైతులు సాగు చేస్తున్నారు ఈ చెరువు నుండి విడుదలయ్యే నీరు పెద్ద కాలువల నుండి మాత్రమే పోతున్నాయి. దీనివల్ల పాటు కాలువల ద్వారా వెళ్లే నీరు ఆగిపోవడం ద్వారా పంటలు సాగుకు నోచుకోవడం లేదని ఎందుకంటే అకాల వర్షా కారణంగా చెరువు కింద ఉండే పాట కాలువలు కూడికతో నిండి ఉండడం వలన నీరు ఆ కాలువల ద్వారా ప్రవహించడం లేదు. దీని ద్వారా ఆ చుట్టుపక్కల ఉండే పొలాలు బీడుగా మారుతున్నాయి. దీనివల్ల ఒక రైతుకు కనీసం 10 ఎకరాలు ఉంటే అందులో ఐదు ఎకరాలు మాత్రమే సాగు చేసుకుంటున్నారని గ్రామ రైతులు తెలియజేస్తున్నారు అలాగే కాల్వ కింద ఉండే పొలాలకు దారి లేక కూలీలు మరియు రైతులు నడవడానికినానా ఇబ్బందులు పడుతున్నారు. కాలువల వెంబడి ఉండే రోడ్డును ప్రతి సంవత్సరం చెప్పడం వలన అది సన్నబడి వాటి వెంబడి నడవటానికి కష్టంగా ఉంది అదేవిధంగా ఎరువులు చల్లడానికి కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని ఈ చెరువు కింద అధిక మొత్తంలో సాగు పొలం రైతులు ఉండడం వలన దాదాపుగా సగానికి మాత్రమే సాగు చేస్తున్నారు. మిగిలిన సగభాగం బీడుగా మరియు జమ్ము మొలవడం ద్వారా పంట పొలాలకు ఇబ్బందికరంగా ఉంటుంది. ఈ విషయంపై అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం శూన్యం ఎన్నికల సందర్భంలో అనేక హామీలు ఇచ్చి తర్వాత వాటిని తుంగలో తొక్కారని అదేవిధంగా ఈరోజు చెరువు కింద ఉండే పొలాలు ఎకరానికి ఆరు లక్షలు లేదా ఏడు లక్షలు అయినా కొనేవారు లేకపోతున్నారని గ్రామ రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇట్టి విషయంపై ప్రజా ప్రతినిధులు మరియు ఉన్నత అధికారులు చొరవ తీసుకొని పాటు కాలువలను మరమ్మతు వెంటనే చేపట్టాలని రైతులకు తగు న్యాయం చేయాలని ఆ గ్రామ మాజీ సైనికుడు వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

## అచ్చంపేట ప్రెస్ క్లబ్ ఎన్నిక తీవ్ర జాప్యం..?

- 8 ఏళ్లుగా కమిటీ మారకపోవడంతో అనేక విమర్శలు, ఆరోపణలు.

నవ తెలంగాణ అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గం తెలంగాణ ఉద్యమాలకు ఎంతోమంది తన ఆవ , భావ, మాటలతో... పాటలను అందించిన గొప్ప కళాకారులకు నిలయం అచ్చంపేట. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటి నుంచి అచ్చంపేట ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు ఐక్యంగా, కలిసిమెలిసి ఉండేవారు. ఏ సమస్య వచ్చినా అందరూ ఒకటిగా సముచితమై సమస్యను పరిష్కరించుకునేవారు. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత.. అచ్చంపేట ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించుకున్నారు. అధికార పార్టీకి అనుకూలంగా ఉండే.. నమస్తే తెలంగాణ పత్రిక రిపోర్టర్ చందు నాయక్ ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.వాస్తవానికి రెండేళ్లకు ఒకసారి నూతన కమిటీ ఏర్పాటు చేసుకోవాలి. కానీ అచ్చంపేట ప్రెస్ క్లబ్ కమటీ గత 8 ఏళ్లుగా నూతన కమిటీ ఎన్నిక నోచుకోకపోవడంతో.. ప్రెస్ క్లబ్ లో వర్గ పోరు తీవ్రమైంది. ఉమ్మడి జిల్లాలో ఎక్కడలేని విధంగా అచ్చంపేట ప్రెస్ క్లబ్ లో ప్రింట్ మీడియా ,ఎలక్ట్రానిక్ మీడియా కలిసి ప్రెస్ క్లబ్ గా ఏర్పడ్డారు. సమావేశాలు సభలు నిర్వహించుకునే సందర్భాలలో రాష్ట్రంలోని అచ్చంపేట ప్రెస్ క్లబ్ పలువురు జర్నలిస్టు సంఘాలకు ఆదర్శంగా ఉంటుందని ఉపన్యాసంలో గొప్పగా చెప్పుకున్నారు. కానీ నేడు ఆ ప్రెస్ క్లబ్ లో విచ్ఛిన్నం ఏర్పడింది. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ప్రత్యేక సమావేశం నిర్వహించుకున్నారు. 25 మంది. ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో మీడియాపై జరుగుతున్న అసమానతల పైన, పెరిగిన శాస్త్ర సాంకేతిక మీడియా ప్రచార సాధనాల పైన, అనేక సమస్యల పైన చర్చించుకున్నారు. అచ్చంపేట డివిజన్ లో ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా కమిటీలు వేరువేరుగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీకి ఏర్పాటుకు ప్రయత్నిస్తున్న సందర్భంలో అధ్యక్ష కార్యదర్శులకు అధిక సంఖ్యలో అభ్యర్థులు పోటీ పడడంతో నూతన కమిటీ ఎన్నిక తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారు. త్వరలోనే ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీని ఏర్పాటు చేసుకుంటామని కొందరు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తెలిపారు. అదేవిధంగా ప్రింట్ మీడియా మిత్రులు కూడా త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసుకుంటారని బలంగా జరుగుతుంది. ఏది ఏమైనాప్పటికీ అచ్చంపేట ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల మధ్య విభేదాలు, విమర్శలు జరుగుతున్నాయని పట్టణ ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని సాతాపూర్ గ్రామానికి చెందిన వెంకటస్వామి యాదవ్ కు40,000 రూపాయల చెక్కును ఆడేం బక్కయ్య-9000 రూపాయల సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్ లను మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుజ్జుల పరమేష్ కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఆపద సమయంలో ఆదుకున్న ఎమ్మెల్యే బిరం హర్షవర్ధన్ రెడ్డికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు రామాలయంలో సామూహిక వ్రతాలు

నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ లో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో అషాడ మాసము గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం నాడు ఉదయం 10.30 గంటలకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు.శ్రీవీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతాలు సామూహికంగా ప్రత్యేకంగా సోమవారం ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పాల్గొన్న భక్తులందరికీ గోత్రనామాల తో సంకల్పం చెప్పనున్నట్లు తెలిపారు. రామాలయ అన్న ప్రసాద కమిటీ వారిచే ఉచితంగా సామూహిక భోజనాలు మధ్యాహ్నం ఒంటిగంటకు ఉన్నట్లు తెలిపారు. సత్య సాయి సేవా సమితి, రామాలయ భజన మండలి, రామాలయ మహిళా సభ్యులచే ప్రత్యేకంగా సామూహికభజన ఉన్నాయన్నారు. ఈ వ్రతాలలో భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కోరారు.వివరాలకు 9440981253, 9440075238 లలో సంప్రదించాలని కోరారు.

## బాధిత కుటుంబాన్ని గువ్వల పరామర్శ



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేట మండల పరిధిలోని హాజీపూర్ గ్రామానికి చెందిన వరికుప్పల బాబు ఆదివారం నాడు పదర మండలం, రాయలగండి గ్రామ శివారులో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కంప్రెషన్ పేలుడంతో మరణించగా, విషయం తెలుసుకుని వారి స్వగ్రామానికి వెళ్ళి మృతదేహానికి నివాళి అర్పించి, ఆర్థిక సహాయం అందించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అదేవిధంగా గ్రామానికి చెందిన బుడ్డుల రాజ్ కుమార్ యాక్సిడెంట్ లో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా వారి నివాసానికి వెళ్లి బాధితుడిని పరమార్శించి, ఆర్థిక సహాయం అందించారు.

## ఘనంగా మున్సిపల్ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేట పట్టణంలో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు అనుబంధంగా నడుస్తున్న వనవాసీ సేవా ప్రకల్ప బాలుర అవాసంలో ఆదివారం నాడు అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా హాస్టల్ ఆవరణలో జరుపుకోవడం జరిగిందని పాఠశాల సహా ప్రధానాచార్యులు మంతటి క్రాంతి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఇక్కడ ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన, సంస్కారం, విలువలు గల విద్యను అందిస్తున్నారని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు మిర్యాల సుధాకరయ్య, కోట భాస్కర్,గార్లపాటి పాండురంగం, కేతేపల్లి వెంకటేష్,మంతటి క్రాంతి కుమార్,పర్వతాలు,నరసింహారావు ప్రదీప్,రమేష్,ఇందిరమ్మ,ఉదయ కుమారి పాల్గొన్నారు

## 5న ఉచిత కంటి చికిత్స (ఆపరేషన్) శిబిరం..

నవతెలంగాణ - కందనూలు

జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో జూలై నెల 05-07-2023 బుధవారం ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు.ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పోరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రామ్ రెడ్డికంటి ఆసుపత్రి, ఎనుగొండ, మహబూబ్నగర్ కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు. రోగులకు జిల్లా ఆస్పత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు, సాధారణ పరీక్షలు, కరోణ పరీక్షలు ప్రతిరోజు నిర్వహిస్తామని తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్, లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. రోగులకు పై పరీక్షలు అన్ని కూడా ఒకరోజు ముందే చేయించుకుని,కంటి ఆపరేషన్ కు అర్హులై ఉంటేనే పంపబడును. మరిన్ని వివరాలకు 9440454284, 8106333324 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

## వరుణుడి కోసం రైతుల పూజలు

**అయిజ :** అయిజ మున్సిపాలిటీ 20 వ వార్డు నడిమిపేట నందు కౌన్సిలర్ హుస్సేన్ బీ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో మహిళా రైతులు మరియు ప్రజలు వర్షం కురవాలని వాన దేవునికి పూజలు చేశారు.. ఆదివారం రోజున వరుణుడి కరుణ కోసం రైతులు పూజలు అనంతరం వరుణుడి పేరు మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో 20 వార్డు కౌన్సిలర్ హుస్సేన్ బీ ఇస్మాయిల్ ,13వార్డు కౌన్సిలర్ పెద్ద వెంకటేష్ బీ ఆర్ ఎస్ పార్టీ అయిజ పట్టణ అధ్యక్షుడు మహిబూబ్ పాషా మరియు పలు వార్డు మహిళలు పెద్దలు పాల్గొనడం జరిగింది...

## నేడు కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా



**నవతెలంగాణ-నారాయణపేట టౌన్**

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం కలెక్టరేట్ ముందు ధర్నాను విజయవంతం ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ముందు డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు కాశప్ప పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఆదివారం రోజు జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భవించి తొమ్మిది వసంతాలు పూర్తిచేసుకుని పదవ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నా నారాయణపేట జిల్లాలో ఏ ఒక్కరికి కూడా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వలేదని విమర్శించారు. సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం10 లక్షల రూపాయలు మొత్తం 15 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య డివైఎఫ్ఐ జిల్లా నాయకులు సీతా సుదర్శన్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు..

## కోటకొండ మండల ఏర్పాటులో ఎమ్మెల్యేకు వివక్ష ఎందుకు

- మండల సాధన సమితి కో కన్వీనర్ బి. యాదగిరి



**నవతెలంగాణ- నారాయణపేట టౌన్**

కోటకొండ మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక రిలే దీక్షలు ఆదివారానికి 54వ రోజుకు చేరుకున్నాయి. ఆదివారం దీక్షలో విశ్వకర్మ- విశ్వబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ దీక్షలకు అధ్యక్షతగా విశ్వకర్మ నాయకుడు వెంకటస్వామి వహించగా దీక్షలను మండల సాధన సమితి కోకన్వీనర్ బి.యాదగిరి, ఎడ్ల రాజు, ప్రజాపంతా నాయకులు హాజీమలాంగ్ దీక్షలో పాల్గొన్న వారికి దండాలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని నారాయణపేట ప్రాంతం వెనుకబడింది, ఉద్యమాలు చేసి నారాయణపేట జిల్లా సాధించుకోవడం జరిగింది. నారాయణపేట మండలంలో పెద్ద గ్రామం కోటకొండ చుట్టుపక్కల గ్రామాలు అభివృద్ధి కి నోచుకోవడం లేదు. ఈ ప్రాంతం గతంలో 1984లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు తాలూకా వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను ఏర్పాటు చేసినప్పుడే కోటకొండ మండలం కావడానికి అర్హతలు కలదు, అధికారుల ప్రతిపాదనలు కూడా రావడం జరిగింది. ఆనాడు ఉన్న పెత్తందారి, భూస్వామ్య విధానాల వల్ల మండలం ఏర్పాటు కాక 40 సంవత్సరాలు అభివృద్ధిలో వెనక్కి వెళ్ళింది. నేడు తెలంగాణ ప్రభుత్వం మండలాలు పునర్విభజనలో భాగంగా కోటకొండ మండలం గా ఏర్పాటు అవుతుందని ప్రతి ఒక్కరు భావించారు. ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి కక్షపూరిత విధానాల వల్ల నిర్లక్ష్యానికి గురవుతూ వస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా రంగారెడ్డి జిల్లాలో మాడుగుల మండలంలోని ఇర్విన్ గ్రామాన్ని మండలం గా ప్రకటించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జోగు రామన్న నాగేష్ అనే ఎమ్మెల్యేలు ఆ ప్రాంతంలో మూడు మండలాలు కావాలని వేదికపై అడుగగా వేదిక పైనుండే ముఖ్యమంత్రి ఫోన్ ద్వారా ఆ మండలాలకు సంబంధించిన ప్రతిపాదనలు రెడీ చేసి మండల ఏర్పాట్లకు అవసరమైన విధివిధానాలు రూపొందించమని అధికారులకు చెప్పడం జరిగిందని అన్నారు. అట్టి ఫోటోలు పేపర్లో సోషల్ మీడియాలో వస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మండలాల పునర్విభజన కొనసాగుతుంటే మన ఎమ్మెల్యే నియోజకవర్గంలో గార్లపాడు లో దాదాపు 170 రోజులకు దీక్షలు చేరుకున్నాయి. కోటకొండ గ్రామంలో 54 రోజులు అవుతుంది. కానీ మండల ఏర్పాట్ల కోసం ఏమాత్రం పట్టించుకోకపోవడం నిర్లక్ష్యం చేయడం ఎందుకని ఈ ప్రాంత ప్రజలు రాజకీయ నిర్ణయాల కోసం బలి కావాల్సిందేనా అని ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధికి నోచుకోవడం లేదా ఈ ప్రాంతంలో విద్య, వైద్యం, వ్యాపారం, వ్యవసాయం అభివృద్ధికి ముడిపడి ఉన్న మండలాన్ని వెంటనే ప్రకటించాలని లేనియెడల మండల సాధన సమితి ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన తిరిగి నీ నిర్లక్ష్య వైఖరిని, కక్షపూరిత వైఖరిని తెలియజేస్తూ క్యాంప్ ఆఫీస్ ముట్టడి కూడా చేయడానికి వెనకాడ బోమని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో కోటకొండ మండల సాధన సమితి దీక్షలో వడ్ల కాలప్ప, కమ్మరి కృష్ణ, కంసాలి కిషోర్, కమ్మరి మహేష్, వడ్ల భాను, వడ్ల భాస్కర్, కో కన్వీనర్ ప్రభంజన్ రావు, ప్రవీణ్, మంగలి హనుమంతు, కోలుకుంది బాలప్ప, కొంగరి రాములు ,శంకర్ నాయక్, కోస్గి భీమేష్, రామకృష్ణ ,బాలకృష్ణ, పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**నవతెలంగాణ - జోగులాంబ గద్వాల**

ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండల పరిధిలోని బోయలగూడెం గ్రామానికి చెందిన లబ్దిదారులు వెంకటమ్మ , రామలింగయ్య చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయనిధి క్రింద 18వేల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ ఎంపీపీ విజయ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గద్వాల తిమ్మప్ప, శేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తనూరు ఇథనాల్ కంపెనీ రద్దు చేసేవరకు

# పోరాటం ఆగదు

**నవ తెలంగాణ- మరికల్**

మరికల్ మండల పరిధిలోని చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ ఎదురుగా ఎక్లాస్పూర్ గేట్ దగ్గర నిరవధిక రిలే ధర్నాలు రెండవ రోజు ధర్నా ప్రారంభించారు.కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య ప్రారంభించారు. ఆ ధర్నా శిబిరానికి ఎక్లాస్పూర్ రైతు మండలి నాయకులు రామచంద్రయ్య అధ్యక్షత వహించారు. ధర్నా శిబిరంలో ఎక్లాస్పూర్ నుండి పెద్ద నర్సింలు, మొగిలయ్య, బండారి మల్లేష్, బండారి రామచంద్రయ్య,యు.మధు, కన్మనూరు నుండి చిట్యాల శ్రీనివాసులు, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర మోహనకృష్ణ,చిత్తనూర్ నుండి సుగుణాకర్ రెడ్డి,బి.రాజవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.బండారి లక్ష్మయ్య మాట్లాడుతూ కేంద్రం ఇచ్చే సబ్సిడీ బియ్యాన్ని మొత్తం ఇథనాల్ కంపెనీకి తరలించడం ద్వారా ప్రజలకు బియ్యం లేకుండా తిండి కొరత ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఇథనాల్ ఉత్పత్తి భవిష్యత్ తరాలకు పెద్ద ముప్పుగా పరిణమించనున్నదని, బిజెపి కేంద్ర ప్రభుత్వం ఇథనాల్ పాలసీని వెనకకి తీసుకుని చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇథనాల్ కంపెనీ వల్ల వ్యవసాయం మొత్తంగా దెబ్బతిని, భూగర్భ జలాలు అడుగంటిపోయి, కలుషితమైపోయి గాలి, నీరు, భూములు విషపూరితమైపోవడం వల్ల జంతు జీవజలం, మనుషుల ప్రాణాలకు తీవ్ర ముప్పు ఏర్పడబోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే పనిచేస్తూ ప్రజల ప్రయోజనాలను దెబ్బతీస్తూ భవిష్యత్తు సమాజానికి తీరని నష్టాన్ని కలుగజేసే ప్రణాళికలు రచించడం ఎంత మాత్రం సరి అయింది కాదన్నారు. ఇప్పటికైనా చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ రద్దు చేయకపోతే భవిషత్ లో జరిగే పరిణామాలకు బిజెపి,బిఆర్ ఎస్ పార్టీలే బాధ్యత వహించాలని మోహనకృష్ణ హెచ్చరించారు.బండారి మల్లేష్ మాట్లాడుతూ బాధిత గ్రామాల సర్పంచ్ లు కూడా కంపెనీ వైపు పనిచేయడం శోచనీయమన్నారు .అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం ధారుణమని పెద్ద నర్సింలు ఆవేదన వ్యక్తం చేశారు.చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ. సభ్యులు తదితరులు పాల్గొన్నారు




# దళిత బంధు పథకం దేశానికి ఆదర్శం : ఎమ్మెల్యే

**నవతెలంగాణ - జోగులాంబ గద్వాల**

శనివారం గద్వాల నియోజకవర్గం లో గట్టు మండలం పరిధిలోని ఆరగిద్ద గ్రామానికి చెందిన నర్సింహులు కి దళిత బంధు లబ్ధిదారులకు ఎంపికైన 10 లక్షల వ్యయంతో శివ కోళ్ల ఫారం మంజూరు అయింది. యూనిట్ ని శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడు ఎమ్మెల్యేకి లబ్ధిదారులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ...గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గారు దళితుల కోసం దళిత బంధం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఏ ప్రధానమంత్రికి ఏ ముఖ్యమంత్రి కి రాని ఆలోచనం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆకి రావడం జరిగింది దళితులను కూడా ఆర్థికంగా ఎదగాలని దళిత బంధు పథకానికి శ్రీకారం చుట్టి దళితులు ఆర్థికంగా ఎదగాలి దళితులు కూడా నలుగురికి ఉపాధి కల్పించే విధంగా ఉండాలని దళితులు గతంలో ఓట్లు వేసే యంత్రాలుగా ఉపయోగించుకున్నారు తప్ప వారికి ఏమాత్రం కూడా ఇలాంటి ఆర్థిక సంబంధించిన పథకాలను గాని ప్రయోజనాలు గాని పెట్టలేదు తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ గారు దళితుల కోసం ప్రత్యేకంగా దళిత బంధు, అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితుల మహిళలకు కుట్టుమిషన్లు, కుటీర పరిశ్రమలకు సంబంధించిన పరికరాలను అందజేస్తూ వారికి అన్నివిధాలుగా అండగా నిలిచి నాయకుడు సీఎం కేసీఆర్ గారు పేర్కొన్నారు. దళితులు కూడా ఆత్మ ధైర్యంతో బతికేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు అన్నివిధాలుగా అండగా నిలిచిన నాయకుడు సీఎం కేసీఆర్ గారు అని అన్నారు. దళిత బంధు ద్వారా ప్రతి ఒక్క దళిత బిడ్డ అభివృద్ధి చెందాలని ఆర్థికంగా ఎదగాలని అన్నది ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ విజయ్ , ఛైర్మన్ వెంకటేష్, గట్టు మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బజారి, ఆలీ, శేఖర్, హనుమంతు, మధుసూదన్ రెడ్డి, జయన్న, ఆనంద్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆటానమస్ కు దరఖాస్తుకు అర్హత సాధించిన శ్రీ వేంకటేశ్వర కళాశాల

- నాగర్ కర్నూల్ జిల్లాలో ఆటానమస్ కు దరఖాస్తు చేసుకొనుటకు అర్హత సాధించిన ఏకైక కళాశాల. పాలెం
- స్వయం ప్రతిపత్తి ని సాధిస్తాం.
- కళాశాల ప్రిన్సిపాల్.ఎస్.విద్యారాణి.




**నవ తెలంగాణ - బిజినేపల్లి.**

ఇటీవల ఉన్నత విద్యా కమీషనర్ విడుదల చేసిన నూతన ఆటానమస్ కళాశాలల లిస్ట్ లో నాగర్ కర్నూల్ జిల్లాలోనే ఆటానమస్ కు దరఖాస్తు చేసుకొనుటకు అర్హత సాధించిన ఏకైక కళాశాల బిజినపల్లి మండలం పాలెం లో గల శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల.న్యాక్ గ్రేడ్ (2.74 సిజిపిఏ)తో నాగర్ కర్నూల్ జిల్లాలోనే అత్యధిక గ్రేడ్ ను సాధించిన ఏకైక కళాశాల.ఈ విద్యా సంస్థను 1963లో పాలెం సుబ్బయ్య దార్శనిక దృష్టితో స్థాపించడం జరిగింది.నేడు ఆయన కల సాకారం కాబోతున్న శు భతరుణం.దరఖాస్తు అనంతరం కొన్ని నెలలలో ఆటానమస్ అర్హత పొందిన పిమ్మట ప్రస్తుతం వున్న సౌకర్యాలకంటే అధికంగా అభివృద్ధి దిశలో రూపుదాల్చ బోనుంది.త్వరలో ఎన్ సిసి క్యాంపు తో పాటు ఎన్‌సీసీ యూనిట్ కూడా పొందబోతున్నది.దీని వల్ల కళాశాలలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కూడా పెరుగుతుంది.డిగ్రీలో వివిధ రకాల నూతన కోర్సులు కూడా పెరుగుతాయి.పిజీ తెలుగు తోపాటు సైన్స్, ఆర్ట్స్ కోర్సులు కూడా పెరుగుతాయి.అదే విదంగా పరీక్షల ప్రశ్నాపత్రం తయారీ నిర్వాహణ నిర్వహణ, సిలబస్ రూపకల్పనా విధానం మొదలైన అంశాలు కాళాశల లోనే రూపొందించుకునే వీలుంటుంది.యూజిసి మరియు అటానమస్ బడ్జెట్ తో కళాశాల స్థాయి పెరుగుతుంది. దీనితో పాలెం డిగ్రీ కళాశాల నాగర్ కర్నూల్ జిల్లాకే తలమానికం కానుంది.



### కళాశాల స్థాపించి 60 సంవత్సరాలు ...



కళాశాల స్థాపించి 60 సంవత్సరాల వజ్రోత్సవాల సందర్భంగా మహనీయుడు పాలెం సుబ్బయ్య శ్రమకు నివాళిగా కళాశాలను స్వయం ప్రతిపత్తి స్థాయికి తీసుకురావడానికి కృషి చేస్తామని ప్రిన్సిపాల్ ఎస్. విద్యా రాణి తెలిపారు.ఈ సందర్భంగా పాలెం డిగ్రీ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం కళాశాల అల్యూమ్ని, పూర్వ విద్యార్థుల సంఘం మరియు పాలెం గ్రామం పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

కళాశాల ప్రిన్సిపాల్. ఎస్.విద్యారాణి.

## 6న సమ్మెను విజయవంతం చేయండి

- జీపీ జిల్లా అధ్యక్షులు ఎదిరింటీ నర్సిములు
- ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి



**నవ తెలంగాణ- మరికల్**

మరికల్ మండల కేంద్రంలో ఆదివారం జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా దశల వారి పోరాటాలలో భాగంగా తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు (అనుబంధం) మరికల్ మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు జి బాలయ్య మండల అధ్యక్షులు ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు (అనుబంధం) జిల్లా అధ్యక్షులు ఎదిరింటి నర్సిములు ఐ ఎఫ్ టి యు జిల్లా కోశాధికారి రామాంజనేయులు మాట్లాడుతూ జులై 6 నుండి రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందినందరినీ పర్మనెంట్ చెయ్యాలి పంచాయతీ కార్మికులకు జీఓ నెం.60 ప్రకారం వేతనాలు పెంచాలి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి అన్నారు.ప్రమాదంల్లో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం అందించాలన్నారు.గ్రామాల్లో చెత్తాచెదారం, మానవుల జంతువుల మనం కుళ్లిపోయిన శవాల తొలగింపు మురికి కాలువలను శుభ్రం చేస్తూ నిత్యం మలినాలతో సహజీవనం చేస్తున్నారు అన్నారు.వేతనాలు ఇవ్వాలని చెపుతున్నప్పటికీ ఆ బాధ్యత నుండి ప్రభుత్వాలు తప్పుకుంటున్నాయి అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పంచాయతీల్లో కొత్త కార్మికులను నియమించారు నియమించిన కార్మికులకు పంచాయతీలలో అతి తక్కువ వేతనాలకు పనులు చేస్తున్నారు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం. 51 తీసుకొచ్చి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశ పెట్టింది వివిధ రకాల కేటగిరిలను రద్దుచేసి కాలం పట్టిన కారోబర్, బిల్ కలెక్టర్ల ఆత్మగౌరవాన్ని దెబ్బ చేసింది అన్నారు.సిబ్బందితో నైపుణ్యం లేని పనులు చేయించడంతో అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు అన్నారు. గ్రామంలో పంచాయతీలకు కొత్తగా ట్రాక్టర్లు కేటాయించిన తర్వాత పంచాయతీ కార్మికులతోనే డ్రైవింగ్ చేయించడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడం లేదు ఫలితంగా కార్మిక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి ఆవేదన వ్యక్తం చేశారు బిజెపి ప్రభుత్వం స్వచ్ఛ భారత్ పేరుతో అట్టహాసంగా కార్యక్రమాలను ప్రారంభించి ఫోటోలకు పోజులిస్తూ వాటి యాడ్స్ కొరకు వేల కోట్ల ప్రజా దానాన్ని వృధా చేసింది. బిజెపి రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, అర్షక ప్రజా వ్యతిరేక విధానాలను దూకుడుగా అమలు చేస్తోంది ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడి దారులకు కారుచౌకగా అమ్మేస్తుంది కార్మిక వర్గం ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసింది తెలిపారు.కనీస వేతన చట్టాన్ని అమలు చేయడం లేదు పేదవాన్ని తన్నీళ్ళ తీసుకోవాల్సిన చేతులతో అరకొరగా ఉన్న విద్య ,వైద్యం ,తదితర సబ్సిడీ లను రద్దు చేసింది అన్నారు.డీజిల్ పెట్రోల్ వంటగ్యాస్ ఇతర నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచింది అన్నారు.గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కై జూలై 6 నుండి జరిగే రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెను జయప్రదం చెయ్యాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రతిశీల, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్, జిల్లా నాయకులు కాశప్ప, రాజు కారోబార్, రఘుమూర్తి, రామాంజనేయులు, చిన్న బుచ్చన్న, చెన్నప్ప, ఆంజనేయులు, జమ్ములన్న, లక్ష్మణ్, అనసూయ, కురుమక్క, సత్యమ్మ, రాజమ్మ,మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ నోటా..కాంగ్రెస్ మాట ?

- మరికల్ మండల మండల పరిధిలోని గ్రామాలల్లో చర్చ
- కాంగ్రెస్ పార్టీ జోరుగా హవా !?
- పేట జిల్లాలో బీసీలకే ప్రాధాన్యత

**మరికల్ :** కాంగ్రెస్ మాట...ఎన్నికల కోసం ఎదురు చూస్తున్న ప్రజలు... పేట జిల్లాలో బీసీలకే ప్రాధాన్యత.... . మరికల్ మండల పరిధిలోని అన్ని గ్రామాలల్లో జోరుగా కాంగ్రెస్ పార్టీ గాలి కొనసాగుతుంది. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అంటూ జిల్లాలోని ప్రజలు, రైతులు, యువకులు ఎదురుచూస్తున్నారు. శాసనసభ ఎన్నికల్లో ఎప్పుడు నిర్వహించిన సిద్ధంగా ఉన్నామంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. 9 గత సంవత్సరాల లో తమకు ఎలాంటి గుర్తింపు లేదని, అధికార బి ఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా తమకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ప్రజల కోసం అందిస్తున్నా సంక్షేమ పథకాలు కేవలం మండలంలో రెండు, మూడు, గ్రామాల్లోని పదిమంది కె అందుతున్నాయన్నారు. మిగతా ప్రజలకు సంక్షేమ పథకాలు అందకపోవడంతో అధికార ప్రభుత్వంపై కస్సు బుస్సు గా ఉన్నారని ప్రజలు ఆయా గ్రామాలలో చర్చించుకుంటున్నారు. బి ఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఒకపక్క నిత్యవసర వస్తువులు, ధరలు మండుతున్నాయని ప్రజలు వస్తువులను కొనలేని పరిస్థితిలో ఉన్నారని జిల్లాలో ఆయాల గ్రామాల ప్రజలు ప్రభుత్వ పనితీరుపై ఆగ్రహిస్తున్నట్లు చర్చలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతము ఒక సిలిండర్ రూ, 1300 రూపాయలు తీసుకోవాల్సిన పరిస్థితి దాపరించిందన్నారు. పక్క రాష్ట్రమైన కర్ణాటకలో రూ,500 రూపాయలకే సిలిండర్ అని, అదేవిధంగా మహిళలకు బస్సు సౌకర్యం ఉచితం అని తెలియడంతో చెప్పడంతో మండల పరిధి గ్రామాలలో ఉన్న మహిళలు ఎప్పుడు ఎన్నికలు నిర్వహిస్తారు, అంటూ ఎదురుచూస్తున్నారు. పేట జిల్లాలోని ప్రతి గ్రామంలో వృద్ధులకు నేటికీ సక్రమంగా పెన్షన్లు అందకపోవడం పట్ల ,నేటికీ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మండల ఎంపీడీవో కార్యాలయం నుండి ఎన్నికైన ప్రజా ప్రతినిధుల వరకు తిరుగుతున్న తమకు పెన్షన్లు రాలేదని చర్చలు వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో పార్టీ కార్యకర్తలకే అందుతున్నాయని నిజమైన లబ్దిదారుడికి అందడం లేదని జిల్లాలోని వివిధ గ్రామాలలో ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి బీసీలను విమర్శించడం పట్ల మండల పరిధిలోని బీసీలు దాదాపు 65శాతం వరకు కలిసికట్టుగా గత వారం రోజుల కిందట పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. బీసీలు కలిసికట్టుగా ఉండడం పట్ల పేట జిల్లాలో వచ్చే ఎన్నికల్లో బీసీలే ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం మెండుగా ఉన్నట్లు జిల్లాలో ప్రతి గ్రామంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆయా పార్టీల నుండి బీసీ నాయకులు నిలబడేందుకు సిద్ధంగా ఉన్నట్లు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం ఎన్నికైన నాటినుండి నేటి వరకు ఉద్యోగుల మాటనే లేదని అందుకు చదువుకున్న యువకులు అధికార ప్రభుత్వంపై ముగ్గు చూపడం లేదని జిల్లాలో చర్చించుకుంటున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో ఎన్నికలపై సర్వే కొనసాగుతుంది. ఈ సర్వేలో అధికార పార్టీకి ప్రజలు రైతులు, యువకులు, ప్రాధాన్యత కల్పించడం లేదని సర్వేలో తేలిందని ప్రజలు సమాచారం.నారాయణపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ,బీఎస్పీ మధ్య కొనసాగుతుందని సర్వేలో తేలిందని పేట జిల్లాలో చర్చించుకుంటున్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ?




- 28 మంది విద్యార్థులకు ఎస్ఎస్సి మెమో లు. టీసీలు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వని వైనం
- మూడు సంవత్సరాలైనా అధికారులు స్పందించడం లేదు.

**నవతెలంగాణ - ఉండవల్లి**

ఒక ప్రైవేటు పాఠశాలలో చదివిన భాగ్యానికి విద్యార్థులకు టిసి లు ఎస్ఎస్సి మెమోలు ఒరిజినల్ లేక విద్యార్థి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇందుకు ఉన్నతాధికారులు తోడు కావడంతో విద్యార్థుల బతుకులు చంద్రమంద్రంగా మారుతున్నాయి. మూడు సంవత్సరాల నుంచి ఉన్నత అధికారులకు ప్రైవేట్ యజమానానికి ఫిర్యాదులు చేసిన ఫలితం లేదని విద్యార్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రత్యేక చొర తీసుకొని చదివిన ధ్రువీకరణ పత్రాలు అందే విధంగా చూడాలని విద్యార్థులు వేడుకుంటున్నారు. వివరాల్లోకెళితే.2019 .20 సంవత్సరము నుంచి 2022 సంవత్సరాల వరకు చదివిన 28 మంది విద్యార్థులకు ఎస్ఎస్సి మెమో లు. టీసీలు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదని ఉండవెల్లి మండల పరిధిలోని అల్లంపూర్ చౌరస్తా లో ఉన్న వివేకానంద స్కూల్ పుల్లారు యజమాన్యం. అధికారులు స్పందించడం లేదని వేటికి ధ్రువీకరణ పత్రాలు అందక తీవ్ర సమస్య ఏర్పడిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. పాసైన ధృవీకరణ పత్రాలు ఇవ్వడం లేదని జిల్లా విద్యాధికారి మండల విద్యాధికారి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సర్టిఫికెట్లు ఇవ్వడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని వారి విమర్శించారు.2019 సంవత్సరంలో విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం లో అడ్మిషన్ పొందారు. 2022 సంవత్సరంలో స్వామి వివేకానంద స్కూల్ యజమాన్యం వేరే వారికి అమ్మేశారు. ఆ భవనాన్ని జ్యోతిరావు పూలే బాలుర కు అద్దెకు ఇవ్వడం జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు స్కూలు యజమాను స్కూల్ నడపడం ఆగిపోయింది. విద్యార్థులు పదో తరగతి పాసైన యజమాన్యం ఉన్నత అధికారులు ఇప్పటివరకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోవడంతో పై చదువులకు అడ్డంకులుగా మారాయి. దీంతో విద్యార్థులు మానసిక స్థితి చేరి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోకపోవడంతో నే టికి సమస్యగానే మిగిలింది. ఉద్యోగాలు పై చదువులు చదువుకోడానికి ఒరిజిన ధ్రువీకరణ పట్నాలు అవసరం ఉంది. నా జీవితాలతో ఆట్లాడుకుంటున్న ప్రైవేటు



యజమాన్యం ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

### సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు



అలంపూర్ చౌరస్తాలోని ప్రైవేట్ స్కూల్ వివేకానంద లో అడ్మిషన్ అయినాము. కరోనా సమయంలో అందరం ఉత్తీర్ణత అయినట్లు వారు తెలిపారు. ప్రైవేటు యజమాన్యం స్కూల్ నడవక పోవడం వలన సర్టిఫికెట్లు ఇవ్వడంలో ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు ధ్రువీకరణ పత్రాలు వెంటనే జారీ చేయాలని అధికారులు వేడుకుంటున్నారు.

విద్యార్థినీ, వరలక్ష్మి